Follow: @ANNTELUGU

11-03-2026

# మహా పత్రిక

ANN తెలుగు

బుధవారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 73 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు

**2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు ఆది పుష్కరాలు**

2028 జూలై 13 నుంచి 24 వరకు అంత్య పుష్కరాలు

'తెలంగాణ బ్రాండ్' ప్రతిబింబించేలా ప్రతిష్ఠాత్మక ఏర్పాట్లు

సమన్వయలోపం తలెత్తకుండా స్పెషల్ ఆఫీసర్, శాఖలవారీగా నోడల్ అధికారులు

ఈ నెలఖారుకు డీపీఆర్ పూర్తి... తొలి దశలో 'టైర్ – 1' ప్రాంతాల్లో పనులు

కేబినేట్ సబ్ కమిటీ తొలి సమావేశంలో మంత్రులు


**హైదరాబాద్, మహా :** కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని 'గోదావరి పుష్కరాలు 2027' క్యాబినేట్ సబ్ కమిటీ స్పష్టం చేసింది. 'తెలంగాణ బ్రాండ్' మార్మోగేలా మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. మంగళవారం సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధ్యక్షతన నిర్వహించిన కమిటీ

మిగతా 2లో

టాప్ న్యూస్

### ఆ మంత్రికి మహిళలంటే పిచ్చి

- 5 వేల మందితో అఫైర్
- సంచలన ఆరోపణలు



02

### టీ20 ఫైనల్ టికెట్లపై గుజరాత్ అసెంబ్లీలో వాడీవేడి చర్చ

- తమకు టికెట్లు అందలేదని బీజేపీ ఎమ్మెల్యేల ఆవేదన

02



### మెగా కోడలికి ఆన్‌లైన్ వేధింపులు

- సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు



02



### కొత్తగూడ మండలంలో మరణ మృదంగం

**10 రోజుల్లో 24 మంది మృతి**

**మహబూబాబాద్, మహా:** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో మరణ మృదంగంమోగుతోంది. గడిచిన పది రోజులుగా వినిపిస్తున్న చావు కబుర్లు స్థానికులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. మార్చి 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు.. అంటే కేవలం పది రోజుల్లోనే మండల వ్యాప్తంగా సుమారు 23మంది ప్రాణాలు కోల్పోయారు. కేవలం పది రోజుల్లోనే 11 మంది గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకోవడం, మరో 13 మంది సాధారణ మరణాలు జరగడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఫ్లెక్సీలు చూస్తేనే చనిపోయాడా .. ఎప్పుడు చనిపోయాడు అనే చర్చ జరుగుతోంది. ఫ్లెక్సీలు కడుతుంటే కూడా జనం భయపడుతున్నారు.

### కౌగిలించుకుంటాడు.. కన్నుకొడతాడు

- లోక్‌సభలో రాహుల్ గాంధీపై రిజిజు సెటైర్లు
- ఘాటుగా స్పందించిన ప్రియాంక
- 12 ఏళ్ళుగా తలవంచని నేత రాహుల్ గాంధీయేనని చురక



**న్యూఢిల్లీ, మహా :** లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా మంగళవారం సభలో మాటల యుద్ధం ముదిరింది. రాహుల్ గాంధీ గతంలో ప్రధాని మోదీని కౌగిలించుకుని, ఆ తర్వాత కనుసైగ చేసిన ఉదంతాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు గుర్తు చేస్తూ ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి పార్లమెంట్ పట్ల 'సీరియస్‌నెస్' లేదని కిరణ్ రిజిజు

మిగతా 2లో

### ఆరు గ్యారంటీల అమలుపై అసెంబ్లీలో ప్రైవేట్ బిల్లు పెడతాం

**మాజీ మంత్రి కేటీఆర్**



**హైదరాబాద్, మహా:** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు చేస్తున్న మోసం, అరాచకాలపై రాబోయే బడ్జెట్ సమావేశాల్లో నిలదీస్తామని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఈ బడ్జెట్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన

మిగతా 2లో

# మళ్లీ వర్క్ ఫ్రమ్ హోమ్

## దేశవ్యాప్తంగా లాక్ డౌన్ డేస్ వచ్చే ప్రమాదం

పెట్రోల్, గ్యాస్ సంక్షోభంతో తప్పదంటున్న నిపుణులు

ఇప్పటికే పాక్ తో సహా పలు దేశాల్లో వర్క్ ఫ్రమ్ హోమ్

ఇరాన్ అమెరికా ఇజ్రాయెల్ యుద్ధంతో ప్రపంచం అతలాకుతలం

**(మహా ప్రత్యేకం) :** దేశంలో మళ్ళీ లాక్ డౌన్ డేస్ వస్తున్నాయా అంటే పరిస్థితులు ఆశ్చర్యంలేదనేలా మారాయి. కరోనా కారణంగా దాదాపు రెండేళ్లపాటు ప్రపంచ దేశాలు అతలాకుతలం కాగా, కంపెనీలు వర్క్ ఫ్రమ్ హోమ్ కల్చర్ తీసుకొచ్చారు. అపుడు మహమ్మారి వర్క్ ఫ్రం కల్చర్ తీసుకొచ్చి హోటళ్ళు దుకాణాలను మూసేస్తే, ఇపుడు ఇరాన్ అమెరికా యుద్ధం మళ్ళీ ఆ నాటి లాక్ డౌన్ డేస్ ను తీసుకొచ్చే ప్రమాదం కనబడుతోంది. ఇంధన కొరతతో దేశంలోని అనేక నగరాల్లో హోటళ్ళు మూతపడగా, వాహనాలు కూడా ఆగిపోయే ప్రమాదముంది. ఇరాన్- ఇజ్రాయెల్, అమెరికా యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా చమురు, గ్యాస్ ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మూసివేయడంతో ఆర్థిక సంక్షోభం వైపు ప్రపంచం అడుగులు వేస్తోంది. మార్చి 2న హోర్ముజ్ జలసంధిని మూసివేయగా, ఒక్క వైజాగ్ కే పదివేలకు పైగా కంటైనర్లు తిరిగివచ్చాయి. ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికాతోపాటు అటు సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్, ఇరాక్ లాంటి దేశాల్లోనూ యుద్ధ వాతావరణం కొనసాగుతోంది. ప్రపంచ దేశాలకు ముడి చమురును పంపాలంటే హోర్ముజ్ జలసంధి మాత్రమే కీలకంగా ఉంది. ఇప్పుడు ఆ జలసంధి మూసివేసిన నేపథ్యంలో ప్రపంచ దేశాలు ఆర్థిక సంక్షోభంలో ఉన్నాయి. మరోవైపు ఇప్పటికే పాకిస్థాన్ కీలక నిర్ణయం తీసుకుంది.

వివరాలు 4లో



# మూసివేత దిశగా హైదరాబాద్ హోటల్స్

## సిలిండర్ల సరఫరా నిలిపివేయడమే కారణం

గ్యాస్ సంక్షోభంపై ప్రధాని మోదీ సమీక్ష..

దేశంలో 30 శాతం తగ్గిన గ్యాస్ సరఫరా



**హైదరాబాద్, మహా**

ఇరాన్ ఇజ్రాయెల్ యుద్ధంతో హోటల్ పరిశ్రమ సంక్షోభంలో పడింది. మంగళవారం నుండి బెంగుళూరు సిటీలోని హోటల్స్ అన్నీ గ్యాస్ కొరత కారణంగా మూసివేయగా, చెన్నై, హైదరాబాద్ లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. హైదరాబాద్ హోటల్స్ అసోసియేషన్ మంగళవారం సమావేశమై కీలక నిర్ణయం తీసుకుంది. పశ్చిమాసియాలో తీవ్ర రూపం దాలుస్తున్న ఉద్రిక్త పరిస్థితులతో అంతర్జాతీయంగా చమురు, గ్యాస్ సరఫరా పైన తీవ్ర ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా మన దేశంలో గ్యాస్ వినియోగం పైన ఈ ప్రభావం బాగా కనిపిస్తుంది. గ్యాస్ కొరత ఏర్పడుతుందని దేశవ్యాప్తంగా ఆందోళన కొనసాగుతున్న వేళ కేంద్ర ప్రభుత్వం గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ కు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశాలు జారీ చేసింది.

**ఇబ్బందుల్లో హోటల్ పరిశ్రమ**

కమర్షియల్ గ్యాస్ కొరతతో దేశవ్యాప్తంగా హోటల్ పరిశ్రమ ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతోంది. ముంబై, బెంగళూరు, చెన్నై సహా పలు ప్రధాన నగరాల్లోని హోటళ్లకు ఉరుము ఉరిమి మంగళం మీద పడ్డట్టు గ్యాస్ ఇబ్బందులను తెచ్చిపెట్టింది. గ్యాస్ కొరతతో ఇప్పటికే దేశవ్యాప్తంగా చిన్న చిన్న హోటళ్లు మూతబడుతున్నాయి. గ్యాస్ వినియోగదారులు తప్పకుండా ఈకేవైసీ చేసుకోవాలని సూచించాయి. అలా చేసుకోని గృహ వినియోగదారులకు సైతం ఇక నుంచి గ్యాస్ బుకింగ్ నిలిచిపోనుంది.

మిగతా 2లో

### ఆగిన సరఫరా...

డిస్ట్రిబ్యూటర్ల నుంచి 19 కిలోల వాణిజ్య సిలిండర్ల సరఫరా దాదాపు ఆగిపోయింది. హాస్టళ్లకు, ఆస్పత్రులు లాంటి అత్యవసర విభాగాలకు ఎస్మా నుంచి మినహాయింపును ఇచ్చారు. గ్యాస్ సరఫరా విషయంలో కొన్ని విభాగాలకు పరిమితులు విధించారు. యుద్ధం కారణంగా సరిపడినంత గ్యాస్ సరఫరా లేకపోవడంపై ఉన్నత స్థాయిలో కమిటీ ఏర్పాటు చేశారు. అందుబాటులో ఉన్న గ్యాస్ ఏయే రంగాలకు సరఫరా చేయాలన్న దానిపై అధ్యయనం చేస్తున్నారు. కమిటీ సిఫారసుల మేరకు ఆయిల్ కంపెనీలు గ్యాస్ సరఫరాను కొనసాగించనున్నాయి. గృహ వినియోగదారులు గ్యాస్‌ను పొదుపుగా వాడుకోవాలని, అవకాశం ఉన్నంత వరకు ఇండక్షన్ స్టవ్ లాంటి వాటిని వాడుకోవాలని అధికారులు సూచించారు.

# 11వ రోజు భీకర యుద్ధం

## 1900 మంది ఇరాన్ సైనికుల మృతి.. బాంబు పేలుళ్లలతో దద్దరిల్లిన టెహ్రాన్

ఇజ్రాయెల్, సౌదీ, కువైట్‌లపై ఇరాన్ ప్రతిదాడి

**మహా:** యుద్ధం ఆగడం లేదు. అధినేతను కోల్పోయినా ఇరాన్ తలవంచేదిలే.. తగ్గేదేలే అంటోంది. యుద్ధం మీరు ఆరంభించారు.. మేం ముగిస్తాం అంటూ ఇరాన్ హెచ్చరికలు కూడా చేస్తోంది. పశ్చిమాసియాలో 11వ రోజు కూడా భీకరయుద్ధం జరుగుతోంది. వందల మందికి పైగా ఇరాన్ సైనికులు చనిపోయినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఆరు విమానాశ్రయాలపై దాడి చేసినట్లు పేర్కొంది. ఇజ్రాయెల్, అమెరికా స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ 33వ విడత డ్రోన్లు, క్షిపణుల వర్షం కురిపించింది.

మిగతా 2లో





### ఆదిలాబాద్‌లో కౌన్సిలర్ల బాహాబాహీ

- వారు చర్చ కోరుకోలేదు.. రచ్చే
- కాంగ్రెస్ బిజెపి కౌన్సిలర్ల మధ్య తొలిపోరు
- ఎమ్మెల్యే పాయల్ శంకర్ వైఫల్యాలు కౌన్సిల్ పై రుద్దాలని చూస్తున్నారు చైర్ పర్సన్ ఫైర్

02



# మళ్ళీ వర్క్ ఫ్రమ్ హోమ్

- దేశవ్యాప్తంగా లాక్ డౌన్ డేస్ వచ్చే ప్రమాదం
- పెట్రోల్, గ్యాస్ సంక్షోభంతో తప్పదంటున్న నిపుణులు
- ఇప్పటికే పాక్ తో సహా పలు దేశాల్లో వర్క్ ఫ్రమ్ హోమ్
- ఇరాన్ - అమెరికా ఇజ్రాయెల్ యుద్ధంతో ప్రపంచం అతలాకుతలం

**(మహా ప్రత్యేకం):** దేశంలో మళ్ళీ లాక్ డౌన్ డేస్ వస్తున్నాయా అంటే పరిస్థితులు ఆశ్చర్యంలేదనేలా మారాయి. కరోనా కారణంగా దాదాపు రెండేళ్లపాటు ప్రపంచ దేశాలు అతలాకుతలం కాగా, కంపెనీలు వర్క్ ఫ్రమ్ హోమ్ కల్చర్ తీసుకొచ్చారు. అపుడు మహమ్మారి వర్క్ ఫ్రం కల్చర్ తీసుకొచ్చి హోటళ్ళు దుకాణాలను మూసేస్తే, ఇపుడు ఇరాన్ అమెరికా యుద్ధం మళ్ళీ ఆ నాటి లాక్ డౌన్ డేస్ ను తీసుకొచ్చే ప్రమాదం కనబడుతోంది. ఇంధన కొరతతో దేశంలోని అనేక నగరాల్లో హోటళ్ళు మూతపడగా, వాహనాలు కూడా ఆగిపోయే ప్రమాదముంది. ఇరాన్ ఇజ్రాయెల్, అమెరికా యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా చమురు, గ్యాస్ ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇరాన్ హార్ముజ్ జలసంధిని మూసివేయడంతో ఆర్థిక సంక్షోభం వైపు ప్రపంచం అడుగులు వేస్తోంది. మార్చి 2న హార్ముజ్ జలసంధిని మూసివేయగా, ఒక్క వైజాగ్ కే పదివేలకు పైగా కంటైనర్లు తిరిగివచ్చాయి. ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికాతోపాటు అటు సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్, ఇరాక్ లాంటి దేశాల్లోనూ యుద్ధ వాతావరణం కొనసాగుతోంది. ప్రపంచ దేశాలకు ముడి చమురును పంపాలంటే హార్ముజ్ జలసంధి మాత్రమే కీలకంగా ఉంది. ఇప్పుడు ఆ జలసంధి మూసివేసిన నేపథ్యంలో ప్రపంచ దేశాలు ఆర్థిక సంక్షోభంలో ఉన్నాయి. మరోవైపు ఇప్పటికే పాకిస్థాన్ కీలక నిర్ణయం తీసుకుంది.

**ఇప్పటికే ప్రకటించిన పాక్**

ప్రస్తుతం పాకిస్థాన్ లో ఉన్న పెట్రోల్, డీజిల్ నిల్వలు కేవలం 26 రోజులకు మాత్రమే సరిపోతాయి. ఆ తర్వాత దేశం ఆగిపోయే పరిస్థితి ఉంది. దాంతో ముందు జాగ్రత్తగా వర్క్ ఫ్రం హోం ప్రకటించింది పాకిస్థాన్. ఇంటి నుండే పనులు చేసుకోండి.. ఆఫీసులకు రావొద్దు.. అనవసరంగా బయట తిరగొద్దు అని ఆదేశాలు జారీ చేసింది. అయితే భారత్ లోనూ ఇలాంటి పరిస్థితే ఉన్నట్లు స్పష్టంగా కనబడుతోంది. అనేక దేశాల్లో దాడుల భయంలో ఆఫీసులు సాగడం లేదు. ప్రపంచ దేశాలతో పాటు భారత్ లోనూ ఆయిల్ ధరలు పెరగడం, గ్యాస్ కొరత ఏర్పడటం వల్ల ఆఫీసులకు వెళ్లే ఖర్చు అధికమవుతోంది. రవాణా ఖర్చులు పెరగడంతో ఉద్యోగులపై ఒత్తిడి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ తీసుకున్న నిర్ణయమే.. భారత్ లోనూ అమలయ్యే అవకాశాలు ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే వర్క్ ఫ్రమ్ హోమ్ వస్తే పెట్రోల్ ఖర్చులు తగ్గిపోవడం, ట్రాఫిక్ టెన్షన్ తప్పడం లాంటి లాభాలు ఉన్నాయి. కానీ నిత్యావసరాల ధరలు పెరగడం, ఇంటి ఖర్చులు పెరగడం లాంటి ఇబ్బందులు కూడా తలెత్తే అవకాశాలున్నాయి. అయినా యుద్ధం తీవ్రతతో చమురు సంక్షోభం భారత్ పై ప్రధానంగా ఎఫెక్ట్ చూపనుంది. అసలే ఆర్థికమాంద్యం, ఆర్థిక సంక్షోభాల ప్రభావం వ్యాపారులతో పాటు సామాన్యులపై కూడా ఉండగా, ఈ యుద్ధం ఎపుడు ముగుస్తుందనే అంశంపై భారత్ లో చమురు దిగులు తొలుగుతుంది.

# కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు

- 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు ఆది పుష్కరాలు
- 2028 జూలై 13 నుంచి 24 వరకు అంత్య పుష్కరాలు
- 'తెలంగాణ బ్రాండ్' ప్రతిబింబించేలా ప్రతిష్ఠాత్మక ఏర్పాట్లు
- సమన్వయలోపం తలెత్తకుండా స్పెషల్ ఆఫీసర్, శాఖలవారీగా నోడల్ అధికారులు
- ఈ నెలఖారుకు డీపీఆర్ పూర్తి... తొలి దశలో 'టైర్ – 1' ప్రాంతాల్లో పనులు
- కేబినెట్ సబ్ కమిటీ తొలి సమావేశంలో మంత్రులు



(మొదటిపేజీ తరువాయి)

తొలి సమావేశంలో సభ్యులు తుమ్మల నాగేశ్వర రావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. పుష్కరాల నిర్వహణ తేదీలు, సంబంధిత శాఖల సన్నద్ధత, భవిష్యత్తు కార్యాచరణను సమీక్షించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సరస్వతీ పుష్కరాలు, సమ్మక్క సారక్క జాతరను అత్యంత వైభవోపేతంగా నిర్వహించిందన్నారు.అదే స్ఫూర్తితో రెట్టించిన ఉత్సాహంతో రాబోయే గోదావరి పుష్కరాలనూ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు ఆది పుష్కరాలు, 2028 జూలై 13 నుంచి 24 వరకు అంత్య పుష్కరాలను నిర్వహించాలని వేద పండితులు నిర్ణయించారన్నారు. సుమారు 8 కోట్ల మంది భక్తులు ఈ పుష్కరాలకు తరలి వచ్చే అవకాశముందని, అందుకు అనుగుణంగానే గోదావరి నది ప్రవహించే జిల్లాల్లో ప్రముఖ దేవాలయాలను అనుసంధానిస్తూ 96 ప్రాంతాలను పుష్కరాల కోసం ప్రత్యేకంగా ఎంపిక చేశామన్నారు. గత పుష్కరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఆయా చోట్ల క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఘాట్లు, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి రాష్ట్ర, జిల్లా ప్రణాళికలను ప్రత్యేకంగా రూపొందిస్తున్నామన్నారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వీలైనంత వేగంగా పనుల్ని ప్రారంభించేలా ముమ్మర కసరత్తు చేస్తున్నామన్నారు. ఈ నెల చివరి నాటికి డీపీఆర్ లను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు. తొలి దశలో భాగంగా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టేందుకు రద్దీ అధికంగా ఉండే తొమ్మిది ప్రాంతాలను 'టైర్ - 1' కింద ఎంపిక చేశామన్నారు. సమన్వయలోపం తలెత్తకుండా గోదావరి పుష్కరాల నిర్వహణకు ప్రత్యేకంగా స్పెషల్ ఆఫీసర్, శాఖల వారీగా నోడల్ అధికారులను నియమిస్తామన్నారు. ప్రతి ఘాట్ దగ్గర ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ఎమర్జెన్సీ రూట్, అత్యాధునిక వైద్య సౌకర్యాలు, పార్కింగ్ తదితర అంశాలపై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. పుష్కర ఏర్పాట్లలో రాజీపడే ప్రసక్తే లేదని, పనుల్లో నాణ్యతకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా అత్యంత పకడ్బందీగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.

# మూసివేత దిశగా హైదరాబాద్ హోటల్స్

## సిలిండర్ల సరఫరా నిలిపివేయడమే కారణం

### గ్యాస్ సంక్షోభంపై ప్రధాని మోదీ సమీక్ష..

### దేశంలో 30 శాతం తగ్గిన గ్యాస్ సరఫరా

(మొదటిపేజీ తరువాయి)

ఇటీవల గృహ వినియోగ సిలిండర్ బుకింగ్ వ్యవధిని 20 నుంచి 25 రోజులకు కేంద్ర ప్రభుత్వం పెంచిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ లోని సుమారు 6000 హోటళ్లపై ఈ ప్రభావం పడుతుండడంతో హోటల్ యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఒకపక్క రంజాన్ మాసం సీజన్ కావడంతో ఈ సమయంలో గ్యాస్ సరఫరా లేకపోతే వ్యాపారాలు ఎలా చేసుకోవాలి చెప్పాలని హోటల్ యజమానులు ప్రశ్నిస్తున్నారు.

**గ్యాస్ కొరతపై స్పందించిన డిస్ట్రిబ్యూటర్ల అసోసియేషన్**

తెలంగాణ రాష్ట్రంలో గ్యాస్ కొరతపై డిస్ట్రిబ్యూటర్ల అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి స్పందించారు. మన రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎల్పీజీ కొరత వచ్చే అవకాశం లేదని, పరిస్థితులు ఇలాగే కొనసాగితే ఇబ్బందులు ఎదురవకుండా మాత్రమే కేంద్రం అప్రమత్తమైందని తెలిపారు. గృహ వినియోగదారులకు సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా కేంద్రం ముందస్తు చర్యలు చేపట్టిందని స్పష్టం చేశారు. కాగా ఇప్పటికే వ్యాపార, హోటల్స్‌కు సిలిండర్లను నిలుపుదల చేస్తూ చమురు సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి.

**మంత్రులతో ప్రధాని మోదీ భేటీ**

మంగళవారం ప్రధాని మోదీ, విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్, చమురు శాకామంత్రి హర్దీప్ సింగ్ పూరీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ , వాణిజ్య శాఖామంత్రి పీయూశ్ గోయల్ లతో భేటీ అయ్యారు. ప్రస్తుతం దేశంలోని ఇంధన నిల్వల పరిస్థితిపై సుదీర్ఘంగా చర్చించారు. భారతదేశంలో తన ఇంధన అవసరాల కోసం పశ్చిమాసియా దేశాలపై ఎక్కువగా ఆధారపడుతోంది. అయితే, ప్రస్తుతం ఇతర దేశాల నుంచి కూడా చమురు దిగుమతులు చేసుకుంటోంది. ముఖ్యంగా అమెరికా, రష్యా, వెనెజువెలా, ఆస్ట్రేలియా సహా ఇతర ఓషియానిక్ దేశాల నుంచి ముడి చమురును సేకరిస్తోందని సమాచారం. కేంద్ర ప్రభుత్వం, దేశంలో ఎల్‌పీజీ, సీఎన్‌జీ, పైప్‌డ్ వంట గ్యాస్ సరఫరాలకు ఎలాంటి ఇబ్బంది ఏర్పడకుండా, సహజ వాయువు కేటాయింపుల క్రమాన్ని మార్చింది. గృహ అవసరాలకు, రవాణా రంగాలకు నిరంతరాయంగా సరఫరాలు చేసేందుకు వీలుగా ఎల్‌పీజీ ఉత్పత్తి, సీఎన్‌జీ, పైప్‌డ్ వంట గ్యాస్‌కు మిగిలిన అన్ని రంగాల కంటే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించింది. ఇరాన్ వర్సెస్ అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం తీవ్రమవుతున్న నేపథ్యంలో మన దేశ గ్యాస్ సరఫరా 30 శాతం మేర తగ్గింది. ఈ నేపథ్యంలోనే చమురు మంత్రిత్వశాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

# కౌగిలించుకుంటాడు, కన్నుకొడతాడు

(మొదటిపేజీ తరువాయి)



విమర్శించారు. సభలో చర్చ జరుగుతున్న సమయంలో ఆయన హిందీలో మాట్లాడుతూ.. "ప్రధానిని కౌగిలించుకుని, తిరిగి తన సీటులోకి వచ్చి తోటి ఎంపీలకు కన్ను కొట్టే (ఆంఖ్ మార్తా హై) నేతను నేనెప్పుడూ చూడలేదు" అని వ్యాఖ్యానించారు. అయితే రిజిజు ఈ వ్యాఖ్యలు చేసే సమయంలో అటు రాహుల్ గాంధీ గానీ, ఇటు ప్రధాని మోదీ గానీ సభలో లేరు. 2018లో జరిగిన అవిశ్వాస తీర్మానం సమయంలో రాహుల్ గాంధీ నాటకీయంగా ప్రధాని మోదీ దగ్గరకు వెళ్లి కౌగిలించుకుని, ఆ తర్వాత తన స్థానంలో కూర్చుని కన్ను కొట్టారు. నాటి ఘటనను రిజిజు ఇప్పుడు మరోసారి ప్రస్తావించగా, అప్పట్లో బీజేపీ దీనిని 'పిల్ల చేష్ట'గా అభివర్ణించింది.

**రిజిజుకు ప్రియాంక స్ట్రాంగ్ కౌంటర్**

రిజిజు ప్రసంగం ముగిసిన వెంటనే రాహుల్ సోదరి, ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా ఘాటుగా స్పందించారు. "గత 12 ఏళ్లుగా తలవంచని ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ మాత్రమే. అందుకే ఆయన ఏం చెప్పినా వీరు జీర్ణించుకోలేకపోతున్నారు" అని ఆమె చురకలంటించారు. మరోవైపు, రిజిజు తన ప్రసంగంలో మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూను ప్రస్తావించడాన్ని కూడా ప్రియాంక తప్పుపట్టారు. "సాధారణంగా నెహ్రూను తిట్టిపోసే వీరు ఇప్పుడు అప్పటి స్పీకర్ జీవీ మావలంకర్‌ను సమర్థిస్తూ నెహ్రూ చేసిన ప్రసంగాన్ని మెచ్చుకుంటున్నారు. ఇది చూస్తుంటే నాకు నవ్వొస్తోంది" అని ఆమె ఎద్దేవా చేశారు.

**మొఘల్ కవిత్వంతో ముగింపు**

రిజిజు తన ప్రసంగాన్ని ఒక ఉర్దూ కవితతో (షాయరీ) ముగించారు. చివరి మొఘల్ చక్రవర్తి బహదూర్‌షా జఫర్ సందర్భంలో ముజ్తర్ ఖైరాబాద్ రాసిన ఈ కవితను ఆయన చదివి వినిపించారు. "నేను ఎవరి కంటికీ వెలుగును కాను, ఎవరి మనసుకూ శాంతిని కాను.. ఎవరికీ పనికిరాని ఒక పిడికెడు ధూళిని నేను" అని దాని అర్థం. అంతకుముందు, కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ.. పార్లమెంటరీ రికార్డులను పరిశీలిస్తే విపక్షాలను అత్యధికంగా అడ్డుకున్న మంత్రిగా కిరణ్ రిజిజు నిలిచిపోతారని విమర్శించారు. దీనికి హోం మంత్రి అమిత్ షా బదులిస్తూ సభా నిబంధనలు పాటించనప్పుడు అడ్డుకోవడం తప్పనిసరని సమర్థించారు.

**అసలు వివాదం ఎక్కడ మొదలైంది?**

స్పీకర్ ఓం బిర్లాపై విపక్షాలు ఇంతలా మండిపడటానికి ప్రధాన కారణం 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ' అనే పుస్తకం. మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎంఎం నరవాణే రాసిన ఈ పుస్తకంలోని కొన్ని అంశాలను రాహుల్ గాంధీ ఇటీవల సభలో ప్రస్తావించారు. 2020లో చైనాతో సరిహద్దు ఘర్షణల సమయంలో ప్రధాని మోదీ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని ఆ పుస్తకం ద్వారా 'ఎండగట్టే' ప్రయత్నం చేశారు. అయితే, రక్షణ మంత్రిత్వ శాఖ క్లియరెన్స్ ఇవ్వని ఆ పుస్తక ప్రతిని సభలో ప్రస్తావించడం చట్టవిరుద్ధమని ప్రభుత్వం వాదిస్తోంది. ఈ వివాదమే చివరకు స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం దాకా వెళ్లింది. ఈ అంశంపై బుధవారం అమిత్ షా సభలో ప్రసంగించనున్నారు.

# టీ20 ఫైనల్ టికెట్లపై గుజరాత్ అసెంబ్లీలో వాడీవేడి చర్చ

## తమకు టికెట్లు అందలేదని బీజేపీ ఎమ్మెల్యేల ఆవేదన

**మహా:** వరల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్ టికెట్లపై అసెంబ్లీలో హాట్ హాట్ చర్చ జరిగింది. మా రాష్ట్రంలో మాకే ప్రవేశం లేకుంటే ఎలా అధ్యక్షా అంటూ అక్కడి ఎమ్మెల్యేలు నిలదీశారు. ప్రజా సమస్యలపై చర్చ జరగాల్సిన అసెంబ్లీలో క్రికెట్ మ్యాచ్ టికెట్లపై వాడివేడి చర్చ జరగడం గుజరాత్‌లో చోటుచేసుకుంది. టీ20 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ టికెట్ల విషయంపై అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య గత రెండు రోజులుగా అసెంబ్లీలో తీవ్ర వాగ్వాదం నడుస్తోంది. మార్చి 8న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఇండియాన్యూజిలాండ్ ఫైనల్ మ్యాచ్‌కు తనకు టికెట్లు దొరకలేదని బీజేపీ ఎమ్మెల్యే అరవింద్ పటేల్ సభలో ప్రస్తావించారు. దీనిపై స్పందించిన రాష్ట్ర మంత్రి, భవిష్యత్తులో జరిగే ఫైనల్ మ్యాచ్‌లకు శాసనసభ్యుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలు ఈ చర్చను తీవ్రంగా తప్పుబట్టారు. "ప్రజల సొమ్ముతో నడుస్తున్న అసెంబ్లీలో ప్రజా సమస్యలపై కాకుండా క్రికెట్ టికెట్లపై చర్చ జరగడం దారుణం. పాఠశాలల్లో పిల్లలకు అడ్మిషన్లు దొరకడం లేదు, ఆసుపత్రుల్లో పడకలు లేవు, పేదలకు బస్సు సర్వీసులు అందుబాటులో లేవు. ఇలాంటి సమయంలో టికెట్లపై చర్చ అవసరమా?" అని ఆప్ ఎమ్మెల్యే గోపాల్ ఇటాలియా ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలు అసెంబ్లీలో ఎలాంటి అంశాలు చర్చిస్తున్నారో గమనించాలని ఆయన అన్నారు.




# మెగా కోడలికి ఆన్‌లైన్ వేధింపులు

## సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు

**హైదరాబాద్, మహా:** సోషల్ మీడియాలో అసభ్యకర వ్యాఖ్యలు చేస్తూ తమ పరువుకు భంగం కలిగించేలా ఆన్‌లైన్ వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ సినీ నటి లావణ్య త్రిపాఠి సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఐటీ చట్టం సెక్షన్ 67తో పాటు భారత న్యాయ సంహిత (బీఎన్ఎస్) 78, 79 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఒక అకౌంట్ ద్వారా తనపై, తన కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని పలు పోస్టులు, కామెంట్లలో దూషణలు, సంబంధాలపై అసభ్య వ్యాఖ్యలు చేస్తున్నారని లావణ్య ఫిర్యాదులో తెలిపారు.

# గ్రామపంచాయతీలకు శాశ్వత భవనాలు



- తెలంగాణ టూరిజాన్ని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలి
- అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ఉపాధి కోర్సులు
- ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్, మహా :** రాబోయే మూడేళ్ళలో రాష్ట్రంలో శాశ్వత భవనాలు లేని గ్రామపంచాయతీలు అన్నిటికి శాశ్వత భవనాలు నిర్మించాలని, ఆ మేరకు పంచాయతీరాజ్ శాఖ ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు పోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం సచివాలయంలో ప్రీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, గడ్డం వివేక్ లతో కలిసి ఆయా శాఖల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ స్థలాలు అందుబాటులో ఉన్నచోట తాసిల్దార్ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాలు కలిపి నిర్మించే అవకాశాలు పరిశీలించాలని సూచించారు. అంగన్ వాడి కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. చిన్నారుల మెదడు బలంగా ఎదిగేందుకు అవసరమైన పౌష్టికాహారంతో పాటు బోధనా పద్ధతులతో వారికి తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. పట్టణాల్లో రహదారుల పైన కొంతమంది చంటి బిడ్డలను పెట్టుకొని యాచక వృత్తి కొనసాగిస్తున్నారు వారందరినీ శిశు విహార్ కు తరలించి అవసరమైన చర్యలు చేపట్టాలని, రోడ్లపై చంటి బిడ్డలు పట్టపగలు ఎండకు, వర్షాకాలంలో వానకు తడిసి వారి విలువైన బాల్యం మసకబారిపోతుందని ఆ విధంగా జరగడానికి అవకాశం లేకుండా చూడాలని డిప్యూటీ సీఎం తెలిపారు. శిశు విహార్ లో మోడ్రన్ కిచెన్ నిర్మించాలని సూచించారు. ఉపాధి కల్పించే విధంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులు రూపొందించాలని, గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా ఎంఓయూ కుదుర్చుకున్న కంపెనీలను సంప్రదించి అందుకు అనుగుణంగా ఏటిసి సెంటర్ల లో కోర్సులు ప్రవేశ పెట్టాలని సూచించారు. క్యూర్, ప్యూర్ రేర్ పాలసీకి అనుగుణంగా వచ్చే పరిశ్రమలను దృష్టిలో పెట్టుకుని అందుకు అనుగుణంగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులు ప్రవేశ పెట్టాలి, స్కిల్ యూనివర్సిటీతో అనుసంధానం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక మైనింగ్ ట్రైబల్ ఏజెన్సీల ద్వారా మాత్రమే జరగాలని ,ఈ క్రమంలో ఏజెన్సీలకు ఐటీడీఏ ల నుంచి పూర్తిస్థాయిలో సహకారం అందించాలని, వారిని ఆర్థికంగా బలోపేతం చేసి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. కవ్వాల్, శ్రీశైలం వంటి టైగర్ జోన్లు అభివృద్ధి చేసుకోవాలని పర్యాటకులను ఆకర్షించే విధంగా ఎకో, టెంపుల్ టూరిజం ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించేందుకు యువతను చైతన్యం చేయాలని, డ్రగ్స్ వినియోగం ద్వారా జరిగే నష్టాన్ని కళ్లకు కట్టినట్టు చూపించే విధంగా గ్రామస్థాయిలో కళారూపాలు ప్రదర్శించేలా సాంస్కృతిక శాఖ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా కళాకారులకు జీవనోపాధి కలగడంతో పాటు సమాజంలో మంచి మార్పు కనిపిస్తుందని అన్నారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ సిఎస్ సంజయ్ కుమార్, మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, సీసీఎల్ఏ సెక్రటరీ లోకేష్ కుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ అనిత రామచంద్రన్, దివ్య దేవరాజ్, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, గృహ నిర్మాణ శాఖ సెక్రటరీ గౌతం , డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్‌లో కౌన్సిలర్ల బాహాబాహీ

- వారు చర్చ కోరుకోలేదు.. రచ్చే
- కాంగ్రెస్ బిజెపి కౌన్సిలర్ల మధ్య తొలిపోరు
- ఎమ్మెల్యే పాయల్ శంకర్ వైఫల్యాలు కౌన్సిల్ పై రుద్దాలని చూస్తున్నారు- చైర్ పర్సన్ ఫైర్

**ఆదిలాబాద్, మహా:** ఆదిలాబాద్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మంగళవారం రసాభాసగా మారింది. కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం జరిగింది. రెండు పార్టీల కౌన్సిలర్లు పరస్పరం చొక్కాలు పట్టుకుని, బాహాబాహీకి దిగారు. ఇరు పార్టీల గందరగోళం మధ్యనే ఛైర్‌పర్సన్ అనూష 'అజెండా పాస్' అంటూ ప్రకటన చేసి తన ఛాంబర్‌లోకి వెళ్లిపోయారు. అయితే చర్చ లేకుండానే అజెండాను ఎలా పాస్ చేస్తారని బీజేపీ కౌన్సిలర్లు ఛైర్‌పర్సన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు చర్చ కోరుకోలేదని, రచ్చే కోరుకున్నారని చైర్ పర్సన్ మండిపడ్డారు. ఛైర్‌పర్సన్ ఛాంబర్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఛైర్‌పర్సన్, కాంగ్రెస్ కౌన్సిలర్లు బయటకు రాకుండా బీజేపీ కౌన్సిలర్లు అడ్డుకున్నారు. పోలీసులు జోక్యంతో ఛైర్‌పర్సన్ బయటకు వచ్చారు. దీంతో దాదాపు మూడు గంటల పాటు అక్కడ ఉద్రిక్తత నెలకొంది. నీటి సమస్యపై చర్చించాలని బీజేపీ కౌన్సిలర్లు డిమాండ్ చేయడం ఉద్రిక్తతకు దారితీసింది. కాంగ్రెస్ కౌన్సిలర్ అజయ్, బీజేపీ కౌన్సిలర్ రాకేష్ మధ్య తోపులాట చోటు చేసుకుంది. పాలకవర్గం సభను నామమాత్రంగా నిర్వహిస్తున్నారని బీజేపీ కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు. నీటిసమస్యపై రెండున్నరేళ్ళుగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారని, మహిళా చైర్ పర్సన్ ను అవమానించే లక్ష్యంతో పాయల్ శంకర్ దురుద్దేశపూర్వకంగా సుదీర్ఘ ఉపన్యాసం చేసి కౌన్సిలర్లను రెచ్చగొట్టి వెళ్ళారని కాంగ్రెస్ కౌన్సిలర్లు ఆరోపించారు. పాయల్ శంకర్ నిర్లక్ష్యాన్ని, రెండున్నరేళ్ళ పనితీరును అడుగడుగునా కడిగిపారేస్తామన్నారు. ఆయన కబ్జాల బండారం బయటపెడతామని కౌన్సిలర్లు, కాంగ్రెస్ నేతలు ధ్వజమెత్తారు.

# 11వ రోజు భీకర యుద్ధం



(మొదటిపేజీ తరువాయి)

అమెరికాకు చెందిన రెండు అత్యాధునిక ఎంక్యూ9 రీపర్ డ్రోన్లను ధ్వంసం చేసిన వీడియోను ఇరాన్ పంచుకుంది. అటు తుర్కియెలోకి ప్రవేశించిన ఇరాన్ బాలిస్టిక్ మిస్సైల్‌ను నాటో కూల్చివేసింది. బహ్రెయిన్‌లో ఇరాన్ భారీ డ్రోన్ దాడి చేసింది. బాంబు పేలుళ్లతో టెహ్రాన్ దద్దరిల్లగా, ఇజ్రాయెల్, సౌదీ, కువైట్ లపై ఇరాన్ ప్రతిదాడి చేసింది. దీర్ఘకాల యుద్ధానికి ఇరాన్ సిద్ధమని ప్రకటించింది. ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, కువైట్ లక్ష్యంగా ఇరాన్ డ్రోన్ దాడులు చేయగా, చమురు నిక్షేపాల వైపు వచ్చిన 2 డ్రోన్లను కూల్చివేసినట్లు సౌదీ రక్షణశాఖ ప్రకటించింది. యుద్ధం ఎప్పుడు ముగియాలో తమదే నిర్ణయమని ఇరాన్ సైనిక ప్రతినిధి ప్రకటించారు.

## ట్రంప్ జాగ్రత్త - ఇరాన్ హెచ్చరిక

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ నాయకుల మధ్య మాటల యుద్ధం ముదిరింది. మంగళవారం ఇరాన్ ఉన్నతాధికారి ఒకరు ట్రంప్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. 'త్యాగాలకు సిద్ధపడే ఇరాన్ నీ బెదిరింపులకు భయపడదు' అని ఘాటు స్పందించారు. ట్రంప్ కంటే హేమాహేమీలే ఇరాన్‌ను ఏమీ చేయలేకపోయారని పేర్కొన్నారు. ఇరాన్‌ను అంతం చేయాలని చేస్తే నీకే ఆ గతి పడుతుందని జాగ్రత్తగా ఉండు అంటూ హెచ్చరికలు జారీ చేయడం సంచలనంగా మారింది.

## అమెరికాతో చర్చలకు ఇరాన్ నో

ఇజ్రాయెల్ అమెరికాతో సైనిక ఘర్షణ వేళ ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరఘ్చి కీలక వ్యాఖ్యలు చేశారు. వాషింగ్టన్‌తో దౌత్య చర్చలలో తిరిగి పాల్గొనే అవకాశాన్ని తోసిపుచ్చారు. అమెరికాతో చర్చలు జరపడం అనే ప్రశ్న మరోసారి తలెత్తుతుందని తాను అనుకోవట్లేదని తెలిపారు. ఎందుకంటే అమెరికాతో చర్చలు తమకు చేదు అనుభవాన్ని మిగిల్చాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఓ న్యూస్ ఛానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. టెహ్రాన్ శత్రువులను ఎదుర్కోవడానికి నిమగ్నమై ఉందని ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరఘ్చి స్పష్టం చేశారు. "మేము గతేడాది జూన్‌లో అమెరికాతో చర్చలు జరిపాం. చర్చల మధ్యలో అమెరికా మాపై దాడి చేసింది. ఈ ఏడాది మళ్లీ చర్చలు ప్రారంభించాం. మాపై దాడి చేయాలనే ఉద్దేశ్యం లేదని వారు మాకు హామీ ఇచ్చారు. ఇరాన్‌తో అణు సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకుంటామని, చర్చల ద్వారా సమస్యకు పరిష్కారం కనుగొంటామని అన్నారు. దౌత్యపరమైన పురోగతి లభించేటప్పటికే ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా కలిసి దాడులకు దిగాయి. కాబట్టి అమెరికాతో చర్చలు ఇకపై మా అజెండాలో లేవు. " అని సయ్యద్ అబ్బాస్ స్పష్టం చేశారు.

# ఖమ్మం వెలుగుమట్ల బాధితులకు ఇంటి పట్టాలు, ఇందిరమ్మ ఇళ్లు

- 412 మంది గుర్తింపు
- 750 నివాసాలు కూల్చిన అధికారులు
- నిజమైన అర్హులకు అన్యాయం జరిగిందంటూ బాధితుల ఆవేదన

**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లా కేంద్రంలోని వెలుగుమట్లలో భూదాన్ భూమి నిర్వాసితుల సమస్య పరిష్కారం దిశగా ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తుంది. మొత్తం 750 నివాసాలు కూల్చి వేయగా సమగ్ర విచారణ జరిపి 412 మందిని అర్హులుగా తేల్చారు. బుధవారం రోజు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల చేతుల మీదుగా ఇంటి పట్టాలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేయనున్నారు. అందుకోసం మంగళవారం సాయంత్రం ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో టోకెన్లు పంపిణి చేశారు. ఎక్కడి భూములను ఇస్తారనే సమాచారం అధికారులు ఇంకా ఇవ్వలేదు. అయితే చాలా మంది బాధితులు టోకెన్లు తమకు ఇవ్వలేదని నిజమైన అర్హులకు అన్యాయం చేశారని కొందరు కన్నీటిపర్యంతం అయ్యారు. అదనపు కలెక్టర్ టోకెన్లు రాని గుడిసె వాసుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మళ్లీ దర్యాప్తు చేసి అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. కాగా పట్టాల కోసం టోకెన్లు తీసుకున్నవారు ఆనందం వ్యక్తం చేస్తుండగా టోకెన్లు రాని వారు మాత్రం తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఆరు గ్యారంటీల అమలుపై అసెంబ్లీలో ప్రైవేట్ బిల్లు పెడతాం: కేటీఆర్

(మొదటిపేజీ తరువాయి)

వ్యవధి 60 శాతం పూర్తవుతోందన్నారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వ ప్రాధాన్యాలు, హామీల విషయంలో, చిత్తశుద్ధి బయటపడుతుందని చెప్పారు. ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలపై ప్రశ్నిస్తామని, బీఆర్ఎస్ తరఫున ప్రైవేట్ బిల్లు పెడతామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అసెంబ్లీ నడపడం ఇష్టం లేదన్న కేటీఆర్ పేదల ఇళ్లపై బుల్డోజర్లు నడుపుతున్నట్లే అసెంబ్లీలో కూడా బుల్ డోజ్ చేయాలని చూస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి మాటకే జీరో వ్యాల్యూ ఉందని, ఏం చేస్తున్నారో ఆయనకే అర్థం కావడం లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. వంద రోజుల్లోనే చట్టబద్ధంగా అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలకు డబ్బులు లేవంటున్న సీఎం మూసీ ప్రాజెక్టును మాత్రం లక్షన్నర కోట్లతో ఎలా అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు.



## ఆ మంత్రికి మహిళలంటే పిచ్చి
# 5 వేల మందితో అఫైర్
**సంచలన ఆరోపణలు**

**మహా:** కేరళ రాజకీయాలు హాట్ హాట్ గా మారాయి. కేరళ రవాణాశాఖ మంత్రి కే. బీ. గణేష్ కుమార్ తాను 5 వేల మంది మహిళలతో ప్రేమాయణం జరిపానని ఇటీవల చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. అతడిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో కేరళలోని ఎస్ ఎన్ డీపీ జనరల్ సెక్రటరీ వెళ్లప్పల్లి నటేషన్.. మంత్రి కే. బీ. గణేష్ కుమార్ పై సంచలన ఆరోపణలు చేశారు. "మంత్రి కే. బీ. గణేష్ కుమార్ కు మహిళలు, గోల్డ్ అంటే పిచ్చి. అతడు కామాంధుడు. అతడు ఎప్పుడూ చీప్ మ్యానెర్ లో మాట్లాడుతాడు. వెంటనే పినరయి విజయన్ అతడిపై చర్యలు తీసుకోవాలి. మంత్రిగా ఉన్నవాళ్లు ఎవరైనా తాను 5 వేల మంది మహిళలతో ఎఫైర్ పెట్టుకున్నానని మాట్లాడుతాడా..? ఇలాంటి వారు కేబినెట్ కు మచ్చ. తక్షణమే గణేష్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని సీఎం పినరయి విజయన్ ను డిమాండ్ చేస్తున్నా" అని ఎస్ ఎన్ డీపీ జనరల్ సెక్రటరీ వెళ్లప్పల్లి నటేషన్ భగ్గుమన్నారు.

# పాయల్ శంకర్ వి చిల్లర రాజకీయాలు.. బండారి సతీష్



**ఆదిలాబాద్ మహా:** ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ చిల్లర రాజకీయాలు మానుకోవాలని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ భర్త మాజీ కౌన్సిలర్ బండారి సతీష్ హితవు పలికారు. మంగళవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఎక్స్ అఫీషియో సభ్యునిగా గౌరవంగా పక్కకు కూర్చోవాల్సింది పోయి సుధీర్ఘ ప్రసంగంతో పాలక వర్గ సమావేశాన్ని వృధా చేసారని తన పార్టీ కౌన్సిలర్లతో సమావేశం సజావుగా సాగకుండా రభస సృష్టించేలా చేసారని ఆరోపించారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నవేళ కొత్తగా ఎన్నికైన మహిళా చైర్ పర్సన్ కు సహకారమందించాల్సింది పోయి అనవసర రాద్ధాంతం జరిగేలా చేసారని విమర్శించారు. ఇందుకు ముందే తన పార్టీ కౌన్సిలర్లతో ఇంటివద్ద తగిన కార్యాచరణ రూపొందించుకున్నారన్నారు.ఒక ఎమ్మెల్యేగా నియోజక వర్గానికి ఏం చేసావో చెప్పాలన్నారు.ఆదిలాబాద్ పట్టణంలో కబ్జాలకు పాల్పడింది వాస్తవం కాదా అన్నారు. మీరు వేల కోట్లు ఎలా సంపాదించారో చెప్పాలన్నారు. ఒక మహిళా చైర్ పర్సన్ కొత్తగా తొలి సమావేశానికి హాజరైతే సహకరించాల్సింది పోయి అవమేళనగా మాట్లాడటం తగదన్నారు. అది మీ విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. ఆదిలాబాద్ మహిళలు మీకు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు పాడి రైతులు టీకా వేయించాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, మహా :** పశువులకు పాడి రైతులు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేయించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం దండేపల్లి మండలం రాజంపేట గ్రామంలో జిల్లా పశుసంవర్ధక, పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమానికి జిల్లా పశు వైద్య శాఖ అధికారి యాకుబ్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాడి రైతుల ఆర్థిక అభివృద్ధి, పశువుల సంక్షేమం దిశగా ప్రభుత్వం గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని చెప్పారు. గత సంవత్సరం ఈ కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేసినట్లు వివరించారు. పాడి పశువులు, మేకలు, గొర్రెలు, పౌల్ట్రీ పారాలలో గాలికుంటు వ్యాధి నివారణ దిశగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ మందులను ఉచితంగా అందిస్తుందని, జిల్లాలో పశు వైద్యాధికారులు అందుబాటులో ఉన్నారని అన్నారు. పాడి రైతులు తమ పశువులకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. రైతులు వ్యవసాయ రంగంతో పాటు పాడి పరిశ్రమను నిర్వహిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలు, ప్రణాళికలను, లైవ్ స్టాక్ పథకంలో ప్రభుత్వం 50 శాతం రాయితీ అందిస్తుందని తెలిపారు. అనంతరం గ్రామంలోని వృద్ధాశ్రమాన్ని సందర్శించి ఆశ్రయం పొందుతున్న వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయం, నర్సరీ లను సందర్శించి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హత గల ప్రతి ఒక్కరికి అందించాలని, నర్సరీలలో మొక్కల సంరక్షణ పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలోని గోదావరి నది తీరం సమీపంలో పుష్కర ఘాట్ ఏర్పాటుపై అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు.అలాగే మండలంలోని గూడెం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయాన్ని మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి ఆలయ అభివృద్ధి, వాహనాల పార్కింగ్ అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పర్యాటక రంగ అభివృద్ధి దిశగా అవసరమైన భూములను పరిశీలించి వివరాలతో నివేదిక అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పొలిటికల్ సైన్స్ లో కూనురాజుల సమ్మక్కకు డాక్టరేట్ ప్రధానం

- సబర్మతి విశ్వవిద్యాలయం ద్వారా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ & పీజీ కళాశాలలో అతిథి లెక్చరర్ గా విధులు
- హర్షం వ్యక్తం చేసిన ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, బోధన, బోధనేతర సిబ్బంది



**బెల్లంపల్లి, మహా:** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పొలిటికల్ సైన్స్ సీనియర్ అతిథిలెక్చరర్ కూనురాజుల సమ్మక్క పిహెచ్డి డాక్టరేట్ అందుకున్నారని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. గుజరాత్ లోని అహ్మదాబాద్ లో గల"సబర్మతివిశ్వవిద్యాలయం"లో కూనురాజుల సమ్మక్క పార్ట్ టైం పిహెచ్డి చేశారు. ఆ యూనివర్సిటీలోని సూపర్ వైజర్ డాక్టర్ శివకుమార్ వైష్ గైడ్ షిప్ లో "ఎ సోసియో పొలిటికల్ స్టడీ ఆఫ్ ట్రైబల్ ఉమెన్స్ రోల్ ఇన్ ద పంచాయతీరాజ్ ఇన్స్టిట్యూషన్స్'' అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ పరిశోధన పూర్తి కాగా యూనివర్సిటీలో ఓపెన్ వైవా నిర్వహించారు. కూనురాజుల సమ్మక్క వ్యక్తం చేసిన పరిశోధన అంశాలు ఎగ్జామినర్లను సంతృప్తి పరచడంతో సమ్మక్కకు పీహెచ్డీ డాక్టరేట్ ప్రకటించారు....మహమ్మద్ ఖాసిం బస్తీ నుంచి...మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని మహమ్మద్ ఖాసిం బస్తికి చెందిన కూనురాజుల సమ్మక్క అకాడమిక్ విద్య పూర్తి చేసిన అనంతరం 2000 సంవత్సరం నుండి బెల్లంపల్లి క్లబ్ మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యా వాలంటీర్ ఉపాధ్యాయురాలిగా చేరారు. బెల్లంపల్లి టేకుల బస్తి హై స్కూల్ లో కంప్యూటర్ ఉపాధ్యాయురాలుగా పనిచేశారు. బెల్లంపల్లి బజార్ ఏరియా బ్రాంచ్ హై స్కూల్ లో విద్యా వాలంటీర్ గా విధులు నిర్వహించి ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ విద్యార్థులకు సైతం తరగతులు బోధించారు. 2022 నుండి బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ అతిధి అధ్యాపకులుగా విధులు నిర్వర్తిస్తున్నారు. 2024 నుండి బెల్లంపల్లి ప్రభుత్వ పీజీ కళాశాలలో పీజీ ఎంఏ పొలిటికల్ సైన్స్ విద్యార్థులకు తరగతులు బోధన చేస్తూ విధులు కొనసాగిస్తున్నారు. ఇలా పాతికేళ్లకు పైగానే ఆమె విద్యారంగంతో అనుబంధం కలిగి ఉన్నారు...డాక్టరేట్ సాధనపై సర్వత్రా హర్షం..కూనురాజుల సమ్మక్క సబర్మతి విశ్వవిద్యాలయంలో పిహెచ్డి సీటు పొంది పరిశోధన పూర్తి చేశారు. సమ్మక్క పిహెచ్డి వంటి ఉన్నత డిగ్రీని పొందడం పట్ల యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ , పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ డీన్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ వారు, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ,ప్రొఫెసర్లు ,అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు,తన తల్లిదండ్రులు కూనురాజుల వెంకటి, లక్ష్మి, పోసు, అన్నయ్య కూనురాజుల శ్రీనివాస్, వదినలు , అల్లుళ్లు,అక్కలు, భావలు,చెల్లెలు,కుటుంబ సభ్యులు, బంధువులు, ఊరి ప్రజలు, బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, కళాశాల సూపరింటెండెంట్ పుప్పాల శ్రీనివాస్, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, కళాశాల పూర్వ విద్యార్థులు పత్రికా రంగం ప్రింట్ , ఎలక్ట్రానిక్, మరియు ఆన్లైన్ మీడియా వారు, న్యాయవాదులు ప్రజాప్రతినిధులు , విద్యార్థినీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# సీసీ రోడ్డు పనులకు కంది శ్రీనివాస రెడ్డి భూమి పూజ



**ఆదిలాబాద్ మహా :** కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధికి నిదర్శనమని ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజా పాలన సాగిస్తుందన్నారు. మంగళవారం సాత్నాల మండలంలో ఆయన పర్యటించారు. మండలంలోని జామిని గ్రామాన్ని సందర్శించిన ఆయనకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంజూరైన 20లక్షల ఉపాధి హామీ నిధులతో గ్రామంలో సీసీ రోడ్ పనులకు కొబ్బరి కాయ కొట్టి భూమి పూజ చేసారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూ గ్రామంలోని సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ సంతోష్ రావు స్థానిక కాంగ్రెస్ నేతలు గ్రామస్తులు పాల్గొన్నారు.




## ఘనంగా సావిత్రిబాయి
# పూలే వర్ధంతి

**మందమర్రి, మహా :** మందమర్రి మార్కెట్ బీసీ సంఘం కార్యాలయంలో ఆ సంఘం నేతలు మంగళవారం ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం మందమర్రి పట్టణ అధ్యక్షులు సకినాల శంకర్, ప్రధాన కార్యదర్శి బత్తుల సతీష్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళల సాధికారత కొరకు, వారి హక్కుల కొరకు పోరాటం చేశారని అన్నారు. స్త్రీల విద్య హక్కు కొరకు ప్రథమంగా పోరాటం చేశారని కొనియాడారు. నేటి సమాజంలో విద్య లేకుంటే బ్రతకడం అసాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నేతలు బేర వేణుగోపాలరావు, యదలాపురం రాజు, సత్యనారాయణ, రాయబారపు వెంకన్న, గౌతమ్, గట్ల సారంగపాణి, రవి, సభ్యులు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకుముందు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్..





## 57 ఆటోల స్వాధీనం

**కరీంనగర్, మహా :** ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి ఆదేశాల మేరకు కరీంనగర్లో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై పోలీసులు కొరడా ఝుళిపించారు. మంగళవారం స్థానిక బస్టాండ్ ఇన్ గేట్ వద్ద ట్రాఫిక్ పోలీసులు భారీ స్థాయిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాహన తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో ప్రధానంగా ఆటోలపై దృష్టి సారించిన పోలీసులు, సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించారు. ఈ క్రమంలో,డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం.టాప్ నంబర్లు ప్రదర్శించకపోవడం.వాహన ధ్రువ పత్రాలు లేనివి.నెంబర్ ప్లేట్లు సరిగ్గా లేని 57 ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాల యజమానులకు, డ్రైవర్లకు మోటార్ వాహన చట్టం ప్రకారం జరిమానాలు విధించారు. అనంతరం ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ప్రతి ఆటో డ్రైవర్ తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని, అన్ని రకాల పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ స్పెషల్ డ్రైవ్లో రిజర్వ్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, ఎస్సై ప్రమోద్ రెడ్డితో పాటు ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు.



## కుంగ్ ఫూ పోటీలలో మందమర్రి విద్యార్థుల ప్రతిభ

**మందమర్రి, మహా :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో ఆదివారం నిర్వహించిన ఐదవ రాష్ట్రస్థాయి కుంగ్ ఫూ పోటీలలో మందమర్రి విద్యార్థుల ప్రతిభ నైపుణ్యాలు చాటారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మందమర్రి ఎస్సై గోపతి నరేష్ మంగళవారం సింగరేణి పాఠశాల మైదానంలో వివిధ కుంగ్ ఫూ క్రీడలలో ఉత్తమ ప్రదర్శన చాటి బహుమతులు గెలుచుకున్న వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చిన్న వయసు నుండి చదువులలో రాణిస్తూ, వివిధ క్రీడలలో ప్రాధాన్యత చాటాలని అన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని చెప్పారు. ఓడిపోయిన వారు గెలిచేందుకు ప్రణాళికలు తయారు చేసుకోవడం ద్వారా మెదడు చురుకుగా తయారవుతుందని వెల్లడించారు. అనంతరం మాస్టర్ జెట్టి కృష్ణ, గ్రాండ్ మాస్టర్ హరికృష్ణ లు మాట్లాడుతూ కుంగ్ ఫు కరాటే విద్యను నేర్చుకోవడం వల్ల మానసిక ప్రశాంతత, శరీరక దృఢత్వం, ఆత్మస్థైర్యం పెరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం ఈ పోటీలలో ఉత్తమం ప్రదర్శన చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్న క్రీడాకారులను మరోసారి ఇరువురు ప్రశంసల జల్లులు కురిపించారు.

# కంది శ్రీనివాస రెడ్డి పరామర్శ



**ఆదిలాబాద్ మహా:** బాధలో దుఃఖంలో ఉన్నవారిని పరామర్శించి కొండంత ధైర్యాన్నిస్తారు ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి. మంగళవారం సాత్నాల మండలం న్యూ రాంపూర్ గ్రామాన్ని సందర్శించారు, గ్రామానికి చెందిన పన్నాల ప్రభాకర్ రెడ్డి ఇటీవల అనారోగ్యతో మృతి చెందడంతో వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభాకర్ రెడ్డి మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసారు.



## బెల్లంపల్లి నియోజకవర్గ
# అభివృద్ధికి కృషి

**జిల్లా ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కలిసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్**

**బెల్లంపల్లి, మహా:** బెల్లంపల్లి నియోజకవర్గం అభివృద్ధికై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంత్రి ఇన్చార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావును హైదరాబాదులోని సచివాలయ చాంబర్లో మంగళవారం రోజు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రత్యేకంగా కలిసి అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని జరుగుతున్న అభివృద్ధి పనుల నివేదికలను సైతం అందజేసి సహకరించాలని కోరినట్లు ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే గడ్డం వినోద్. నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన పలు ముఖ్యమైన అంశాలను జిల్లా ఇన్చార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం సహకారం అందించాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలో చేపట్టాల్సిన రోడ్లు, మౌలిక సదుపాయాలు మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై కూడా విస్తృతంగా చర్చించి పరిష్కరించాలని విన్నవించినట్లు తెలిపారు . ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తుందని మంత్రివర్యులు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# రాష్ట్రంలో మహిళల సంక్షేమం, సాధికారతకు ప్రాముఖ్యత



**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, మహా :** తెలంగాణ రాష్ట్రంలో మహిళల సంక్షేమం, సాధికారతకు అధిక ప్రాముఖ్యతనిస్తున్నట్లు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ సమావేశ మందిరం ఆవరణలో నిర్వహించిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కలముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పౌర సంబంధాల అధికారి కృష్ణమూర్తి, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, లక్షెట్టిపేట మున్సిపల్ చైర్ పర్సన్ అంజలి, వైస్ చైర్ పర్సన్ రాజేశ్వరి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సౌర విద్యుత్ ప్లాంట్, పెట్రోల్ బంకుల నిర్వహణతో పాటు ఇందిరా శక్తి క్యాంటీన్లు, పెరటి కోళ్ల పెంపకం, ఇతర అనేక వ్యాపారాలలో ప్రోత్సహిస్తూ మహిళలను ముందంజలో ఉంచే విధంగా కృషి చేస్తుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాయితీ గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. కుటుంబ పెద్దగా మహిళను గుర్తిస్తూ కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులలో స్వయం సహాయక సంఘాల సభ్యులను భాగస్వామ్యులను చేస్తూ చర్యలు తీసుకోవడం జరిగిందని, తద్వారా జిల్లాలో 3 శాతం విద్యార్థుల సంఖ్య పెరిగిందని, రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లా ముందంజలో ఉందని తెలిపారు. విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ మహిళా సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పిల్లలు పుట్టినప్పటి నుండి పెరిగే వరకు కుటుంబంలో మహిళల పాత్ర కీలకమైనదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో సకల సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించి విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఐ కె పి, మెప్మా ద్వారా అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని, ఆరోగ్య మహిళ పథకం ద్వారా మహిళలలో నెలకొన్న దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణ దిశగా పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని, తాత్కాలిక ఉపశమనం కాకుండా పూర్తి స్థాయిలో వ్యాధుల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 15 సంవత్సరాల వయసు కలిగిన బాలికలకు ప్రభుత్వం హెచ్ పి వి వ్యాక్సిన్ ఉచితంగా అందిస్తుందని, భవిష్యత్తులో క్యాన్సర్ వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన మహిళ ఉద్యోగులు పాల్గొన్నారు.



## వాడి వేడిగా తొలి మున్సిపల్ సమావేశం

- ఎమ్మెల్యే పై చైర్ పర్సన్ ఫైర్
- అనవసర రాద్ధాంతం చేసారని మండిపాటు

**ఆదిలాబాద్ :** తొలి మున్సిపల్ సర్వసభ్య సమావేశాన్ని స్థానిక ఎమ్మెల్యే అండ చూసుకుని బీజేపీ సభ్యులు సజావుగా సాగనివ్వలేదని మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆరు అంశాలపై చర్చ జరుగుతున్నవేళ కావాలనే బీజేపీ సభ్యులు బయటకు వెళ్లి రాద్ధాంతం చేసారని అన్నారు.తనకు 49 వార్డులు సమానమేనని పార్టీలకతీతంగా అభివృద్ధి చేసుకుందామన్నారు. పాలక వర్గం ఏర్పడి నెల రోజులు కూడా కాలేదని కావాలనే సభకు అడ్డుపడుతున్నారన్నారు. మీ ఎమ్మెల్యే పట్టణాభివృద్ధికి ఇన్నేళ్లుగా ఏంచేసాడని ఆయన ఇంటిముందు ధర్నా చేయాలని సూచించారు. రౌడీయిజం చేస్తామంటే కుదరదని హెచ్చరించారు. తాను అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని పార్టీలకతీతంగా పట్టణాభివృద్ధికి సహకరించాలన్నారు. అటు తమకు చర్చలో అవకాశమివ్వకుండా పాస్ చేస్తూ వెళ్లారని బీజేపీ సభ్యులు మీటింగ్ హాల్ బయట ధర్నాకు దిగారు. చైర్ పర్సన్ సభ్యులను మీటింగ్ హాల్ నుండి బయటకు రాకుండా అక్కడే బైఠాయించారు.దీంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ బీజేపీ కౌన్సిలర్ల పోటాపోటీ నినాదాలతో దద్దరిల్లింది. అనంతరం పోలీసుల సాయంతో చైర్ పర్సన్ బండారి అనూష బయటకు వెళ్లారు.



## జాబ్ మేళాలో కంది శ్రీనివాస రెడ్డి
# స్ఫూర్తి దాయక ప్రసంగం

**యువత, అధికారుల నుండి స్పందన**

**ఆదిలాబాద్ మహా :** చిన్నదైనా పెద్దదైనా ఉద్యోగం ముఖ్యమని యువత ఖాళీగా ఉండకుండా తమ అర్హతకు దగిన జాబ్ చూసుకోవాలని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.ఆదిలాబాద్ జిల్లా పోలీస్ శాఖా ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, ఎస్పీ అఖిల్ మహాజన్ , ఆత్మ కమిటీ చైర్మన్ సంతోష్ రావు ,డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఏఎస్పీ సురేందర్ రావు, డీఎస్పీ జీవన్ రెడ్డిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యువత విద్యార్హతతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలని సూచించారు. మాతృభాషను కాపాడుకుంటూనే ఇంగ్లీష్ భాషలో ప్రావీణ్యం సంపాదించాలన్నారు.నేటి పోటీ ప్రపంచంలో ఐటీ రంగంతో పాటు ఇతర రంగాలలో ఇంగ్లీష్ తప్పని సరి అన్నారు. వరల్డ్ కాన్ఫరెన్స్ లలో ఏ దేశస్తుడైనా మాట్లాడేది ఇంగ్లీష్ మాత్రమే అన్నారు. అందుకే ఇంగ్లీష్ ఫ్లూయన్సీ పెంచుకోవాలన్నారు.ముందుగా ఆంగ్ల భాషపై ఉన్న భయాన్ని తీసేయాలన్నారు. తనకు చెందిన ఆర్టిఫెంట్ టెక్నాలజీస్ సాఫ్ట్ వేర్ కంపెనీలో కూడా కొన్ని ఉద్యోగవకాశాలు ఉన్నాయని అర్హులు అక్కడ ఏర్పాటు చేసిన కౌంటర్ లో దరఖాస్తులు సమర్పించాలని కోరారు. యువత చక్కగా రాణించాలంటే ఏం చేయాలో ఏం చేయకూడతో వివరిస్తూ చక్కని స్ఫూర్తి దాయక ప్రసంగం చేసారు.యువత అధికారులనుండి ఆయన స్పీచ్ కు మంచి స్పందన లభించింది. ఇంత మంచి కార్యక్రమానికి రూపకల్పన చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో పాటు పోలీస్ శాఖను అభినందిస్తున్నట్టు తెలిపారు.అనంతరం జిల్లాలో ఎస్పీ గా బాధ్యతలు చేపట్టి సంవత్సర కాలం పూర్తి కావడంతో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు వేలాదిమంది నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

ANN తెలుగు

మహా పత్రిక

బుధవారం, హైదరాబాద్

11-03-2026

మహా ప్రత్యేకం






## చారిత్రక చమురు సంక్షోభాలివే!

**ప్రస్తుతం హార్ముజ్ జలసంధి మూసివేత :** రోజుకు 20 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురు సరఫరాకు అంతరాయం

**యోమ్ కిప్పూర్ యుద్ధం (1973):** రోజుకు 4.5 మిలియన్ బ్యారెళ్ల చమురు సరఫరాకు అంతరాయం

**ఇరానియన్ విప్లవం (1978):** రోజుకు 5.5 మిలియన్ బ్యారెళ్ల చమురు సరఫరాకు అంతరాయం

**ఇరాన్-ఇరాక్ యుద్ధం (1980):** రోజుకు 4 మిలియన్ బ్యారెళ్ల చమురు సరఫరాకు అంతరాయం

**కువైట్‌పై ఇరాక్ దండయాత్ర (1990):** రోజుకు 4.3 మిలియన్ బ్యారెళ్ల చమురు సరఫరాకు అంతరాయం

**ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర (2022):** రోజుకు 2 మిలియన్ బ్యారెళ్ల చమురు సరఫరాకు అంతరాయం

# ప్రపంచానికి ఆయిల్ షాక్

## 1973 రిపీట్ అవుతుందా?..

### చమురు మంటలు చల్లారాలంటే రాజకీయ చదరంగం ఆగాల్సిందే..

(మహా ప్రత్యేకం)


యుద్ధం అనే రక్కసి కోరలు చాచినప్పుడు, ఆ సెగ కేవలం సరిహద్దులకే పరిమితం కాదు; అది సామాన్యుడి వంటింటి వరకు తాకుతుంది. ముడి చమురు ధరల పెరుగుదల ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న వేళ, "వినాశకాలే విపరీత బుద్ధి" అన్న చందంగా అగ్రరాజ్యాల పంతాలు మానవాళిని సంక్షోభంలోకి నెట్టేస్తున్నాయి. ప్రపంచం ఆయిల్ షాక్ తో షేకవుతోంది. హార్ముజ్ జలసంధి మూసివేతతో ప్రపంచ చమురు మార్కెట్ అగ్నిపర్వతంలా ఉరకలు పెడుతోంది. ఇరాన్ ఆ ఇరుకైన జలమార్గాన్ని మూసివేసిన క్షణం నుంచి బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ ధరలు రాకెట్లా ఆకాశాన్నంటుతున్నాయి. సోమవారం నాటికి ఒక బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ ధర రూ.11 వేలు (సుమారు 120 డాలర్లు) దాటి, అగ్నిజ్వాలలా ఎగిరింది. కేవలం 24 గంటల్లోనే ధరలు దాదాపు 25 శాతం పైకి దూసుకెళ్లడం – ఇది చరిత్రలో అరుదైన భీకర ఊగిసలాట. ఉదయం నుంచి సాయంత్రం వరకు బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో భారీ తుఫాను సృష్టి అయింది. ఒక బ్యారెల్ ధర రూ.9,300 నుంచి రూ.11 వేల మధ్యలో అలల్లా ఊగిసలాడుతోంది – ఇది మార్కెట్ హృదయ స్పందనలా కదిలింది. హార్ముజ్ మూసివేతతో ప్రతిరోజూ 20 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురు సరఫరా ఆగిపోయింది. ఇది 1973 నాటి ఆయిల్ షాక్ కంటే భీకరమైనదా? ప్రపంచ దేశాలు ఈ సంక్షోభానికి భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుందా? ఈ ప్రశ్నలు ఇప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను వణికిస్తున్నాయి.

### బ్రెంట్ క్రూడ్ – అంతర్జాతీయ ఆయిల్ కింగ్

ప్రపంచ చమురు వాణిజ్యంలో దాదాపు 80 శాతానికి ప్రతీకగా నిలిచినది బ్రెంట్ క్రూడ్. ఇది కేవలం ఒక ముడి చమురు రకం కాదు – అంతర్జాతీయ మార్కెట్ హార్ట్ బీట్. బ్రెంట్ గ్రూస్ అనే జాతి బాతులు వాయవ్య ఐరోపాలో సంచరిస్తాయి. 1970లలో బ్రిటన్‌కు చెందిన షెల్ కంపెనీ ఒక క్షేత్రాన్ని కనుగొని, ఆ బాతుల పేరుతో 'బ్రెంట్' అని నామకరణం చేసింది – ఒక చిన్న పేరు, భారీ ప్రభావం. బ్రిటన్ ముందుగా చమురు మార్కెట్‌పై పట్టు సాధించింది. 1988 నుంచి లండన్ ఇంటర్నేషనల్ పెట్రోలియం ఎక్స్చేంజ్ లో బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ ట్రేడింగ్ మొదలైంది. ఆ సింబల్ 'బి' – సరళమైన అక్షరం, కానీ దాని వెనుక అసాధారణ శక్తి! 2005 నుంచి అమెరికాలోని ఇంటర్ కాంటినెంటల్ ఎక్స్చేంజ్ లో కూడా ట్రేడింగ్ జరుగుతోంది, అక్కడ దీనికి 'బజడ్' చిహ్నం. భారతీయ ఇన్వెస్టర్లు కూడా ఎంసిఎక్స్, ఎన్ ఎస్ ఈ ద్వారా ఈ బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్‌లో పాల్గొనవచ్చు – దూరంగా ఉన్న సముద్రాల్లోని అలలు, ఇక్కడి మార్కెట్‌లో తరంగాలుగా మారుతాయి. ఈ హార్ముజ్ సంక్షోభం ప్రపంచాన్ని మరోసారి ఆయిల్ యుగ ఛాయల్లోకి నెట్టింది. 1973లో అరబ్-ఇజ్రాయెల్ యుద్ధంతో ఓపెక్ దేశాలు చమురు ఎగుమతులు తగ్గించగా, ధరలు ఆకాశాన్నంటాయి – ఆ సంక్షోభం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను కుదిపేసింది. ఇప్పుడు హార్ముజ్ మూసివేతతో అదే భయాందోళనలు మళ్లీ రెచ్చిపోడుతున్నాయి. కానీ ఈ తుఫాను ఎంతకాలం నిలుస్తుంది? ప్రపంచ దేశాలు ఎలా స్పందిస్తాయి? ఈ అగ్ని పరీక్షలో చమురు మార్కెట్ ఏ మలుపు తిరుగుతుంది? – ఇవన్నీ కాలం నిర్ణయించే రహస్యాలు. చమురు రాజ్యం ఒకరోజు మారవచ్చు – కానీ ఈ క్షణంలో బ్రెంట్ క్రూడ్ కింగ్ లా, హార్ముజ్ రహస్యంగా నిలిచి ఉంది.

### ప్రపంచ దేశాల్లో ఆర్థిక సంక్షోభాలకు దారి

2022 తర్వాత తొలిసారిగా చమురు ధరలు పెరుగుతున్నాయి. ఈ పరిణామం ప్రపంచ దేశాల్లో ఆర్థిక సంక్షోభాలకు దారితీస్తుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ఆసియా దేశాల స్టాక్ మార్కెట్లు సైతం నష్టాల బాటలో పయనిస్తున్నాయి. తాజాగా సోమవారం ఉదయం భారత సెన్సెక్స్ సూచీ 2,345 పాయింట్లు పతనమై 76,573 వద్దకు చేరుకుంది. ఇక నిఫ్టీ 708 పాయింట్లు క్షీణించి 23,741 స్థాయికి పడిపోయింది. బ్యాంక్ నిఫ్టీ అత్యధికంగా 4% పతనమైంది. జపాన్‌కు చెందిన నిక్కీ 225 ఇండెక్స్ 6.48 శాతం, దక్షిణ కొరియాకు చెందిన కోస్పి ఇండెక్స్ 8 శాతం పడిపోయాయి. జపాన్‌కు చెందిన ప్రఖ్యాత సాఫ్ట్‌బ్యాంక్ గ్రూప్ షేర్ల ధర సైతం 11 శాతానికిపైగా పతనమైంది. శామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ షేరు ధర 10 శాతం, చిప్‌ల తయారీ సంస్థ ఎస్‌కే హైనిక్స్ షేరు ధర 11.6 శాతం మేర తగ్గాయి.



### యుద్ధం ఎపుడు ఆగుతుంది?

త్వరలోనే యుద్ధం ముగిసిపోతుందని ఓ సారి, ఇరాన్ పూర్తిగా లొంగేవరకు యుద్ధం ఆగదని మరోసారి డొనాల్డ్ ట్రంప్ అంటున్నారు. ఇరాన్‌తో రో ఆరువారాల దీర్ఘకాలిక యుద్ధానికీ తాము రెడీయే అని ఆయన తేల్చి చెబుతున్నారు. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ చనిపోయారు. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌గా ఖమేనీ కుమారుడు ముజ్తబా ఖమేనీ నియమితులు అయ్యారు. ముజ్తబాను కూడా అంతం చేస్తామని ఇజ్రాయెల్ అంటోంది. ఇక ఇరాన్ సైతం ప్రతిఘటనను ఆపడం లేదు. ఇజ్రాయెల్‌తో పాటు అమెరికా సైనిక స్థావరాలున్న అరబ్ దేశాలపైనా మిస్సైళ్లు, డ్రోన్లతో విరుచుకుపడుతోంది. సౌదీ అరేబియాలోని పలు ప్రధాన చమురు క్షేత్రాలపైనా ఇరాన్ ఎటాక్స్ చేసింది. యూఏఈలోని పలు ప్రధాన నగరాలపైనా పెద్దసంఖ్యలో ఇరాన్ మిస్సైళ్లు, డ్రోన్లు పడ్డాయి. ఇటీవలే ఇరాన్‌లోని పలు చమురు క్షేత్రాలపై ఇజ్రాయెల్ దాడులు చేసింది. దీంతో ఇప్పటికిప్పుడు ఈ సైనిక ఉద్రిక్తతలు చల్లారే పరిస్థితి కనిపించడం లేదని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. కచ్చితంగా ఈ పరిణామాలు ముడి చమురు, సహజ వాయువు మార్కెట్‌లను ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయని హెచ్చరిస్తున్నారు.

### ధరల దండయాత్ర

#### లాక్ డౌన్ సూచనలు

అంతర్జాతీయ చమురు సంక్షోభంతో లాక్ డౌన్ నాటి రోజులొస్తాయేమోనన్న ఆందోళన ఉంది. 2022 తర్వాత తొలిసారిగా ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 120 డాలర్ల రేటును తాకి, 52 వారాల గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. చారిత్రక చమురు సంక్షోభాల గణాంకాలను నిశితంగా పరిశీలిస్తే, హార్ముజ్ జలసంధి మూసివేతతో ఎక్కువ ప్రతికూల ప్రభావం పడుతుందని తేటతెల్లం అవుతోంది. ఎందుకంటే హార్ముజ్ మీదుగా ప్రతిరోజు 20 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురు సప్లై అవుతుంటుంది. అది సకాలంలో అందకుంటే భారత్ లాంటి చాలా దేశాల్లో నిత్యావసరాల ధరల మంట మొదలవుతుంది. వంట గ్యాస్ ధరలు రెక్కలు తొడుగుతాయి. ఇప్పటికే హోటల్ పరిశ్రమ దేశవ్యాప్తంగా కుదేలైంది. ఇతర రంగాలు కూడా ఎఫెక్ట్ కానున్నాయి. హాస్టళ్ళు మూతపడుతున్నాయి.

### ముడి చమురు ధరలు ఎందుకు పెరుగుతున్నాయి?

ఈ ఏడాది ఫిబ్రవరి 28 నుంచి ఇరాన్, అమెరికా - ఇజ్రాయెల్ సైనిక ఘర్షణ జరుగుతోంది. ఇరాన్, అమెరికా ప్రభుత్వాల వ్యాఖ్యలను బట్టి ఈ ఘర్షణ ఇంకొన్ని వారాల పాటు కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అప్పటివరకు ముడి చమురు రేట్లు మరింత పెరిగే ముప్పు ఉందని మార్కెట్ పరిశీలకులు హెచ్చరిస్తున్నారు. హార్ముజ్ జలసంధి ఇరాన్ పరిధిలో ఉంది. ఇరాన్, అమెరికా - ఇజ్రాయెల్ సైనిక ఘర్షణ మొదలు కాగానే హార్ముజ్ మీదుగా ఆయిల్ ట్యాంకర్ల రాకపోకలు తగ్గిపోయాయి. అమెరికా, ఇజ్రాయెల్, వాటి మిత్రదేశాల నౌకలకు ఈ జలసంధిని మూసివేస్తున్నట్లు మార్చి 5న ఇరాన్ ప్రకటించింది. తాము అధికారికంగా ఈ మార్గాన్ని పూర్తిగా మూసివేయలేదని ఇరాన్ విదేశాంగ శాఖ అంటోంది. కానీ హార్ముజ్ మీదుగా రాకపోకలకు యత్నించిన పలు ఆయిల్ ట్యాంకర్లపై ఇరాన్ ఆర్మీ దాడులు చేసిందనే వార్తలు వచ్చాయి. ఏది ఏమైనప్పటికీ హార్ముజ్ ప్రభావం ముడి చమురు మార్కెట్‌పై పడింది. బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ఫ్యూచర్స్ రేటు గత 24 గంటల్లోనే దాదాపు 25 శాతం మేర పెరిగిపోయి రూ.11వేలకు (1 బ్యారెల్) చేరింది. భారతదేశానికి అవసరమైన ముడి చమురులో దాదాపు 50 శాతం, సహజ వాయువులో 60 శాతం ఈ హార్ముజ్ జలసంధి మీదుగానే సప్లై అవుతుంటుంది. ఈ మార్గానికి అంతరాయం కలగడం వల్ల భారత్‌లో చమురు ధరలు, వంటగ్యాస్ ధరలు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి.

### 1973 అక్టోబర్ యుద్ధంతో చమురు సంక్షోభం

1973లోనూ పశ్చిమాసియా ప్రాంతంలో జరిగిన ఒక యుద్ధం వల్లే చమురు సంక్షోభం ఏర్పడింది. అప్పట్లో జరిగిన యుద్ధం పేరు యోమ్ కిప్పూర్. దీన్నే 'అక్టోబర్ యుద్ధం' అని కూడా పిలుస్తారు. ఇది 1973 అక్టోబర్ 6 నుంచి అక్టోబర్ 25 వరకు జరిగింది. తొలుత 1973 అక్టోబర్ 6న ఈజిప్ట్, సిరియా సంయుక్తంగా ఇజ్రాయెల్‌పై ఆకస్మిక దాడి చేశాయి. సరిగ్గా యూదుల పవిత్ర దినం 'యోమ్ కిప్పూర్' రోజునే ఈ దాడికి పాల్పడ్డాయి. దీంతో 1973 అక్టోబర్ 14న ఇజ్రాయెల్ సైన్యం ఎదురు దాడిని ప్రారంభించింది. సూయజ్ కాలువను దాటి ఈజిప్ట్ భూభాగంలోకి ప్రవేశించింది. దీంతో 1973 అక్టోబర్ 17 నుంచి చమురు సంక్షోభం ప్రారంభమైంది. ఇజ్రాయెల్‌కు మద్దతు ఇచ్చే దేశాలకు చమురు ఎగుమతులను అరబ్ దేశాలు (ఒపెక్ కూటమి) ఆపేశాయి. ఈ యుద్ధం ప్రారంభం కావడానికి ముందు, 1 బ్యారెల్ ముడి చమురు ధర కేవలం 3 డాలర్లే. యుద్ధం మొదలయ్యాక 1 బ్యారెల్ ముడి చమురు ధర ఏకంగా 12 డాలర్లకు పెరిగింది. అంటే దాదాపు 400 శాతం మేర రేటు ఎగిసింది. చివరకు 1973 అక్టోబర్ 22న ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి మొదటి కాల్పుల విరమణ తీర్మానాన్ని ఆమోదించింది, కానీ యుద్ధం కొనసాగింది. 1973 అక్టోబర్ 25న రెండో కాల్పుల విరమణ అమలులోకి రావడంతో అధికారికంగా యుద్ధం ముగిసింది. ఈసారి కూడా అదే విధంగా 400 శాతం మేర ముడిచమురు ధరలు పెరుగుతాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అదే జరిగితే రవాణా ఛార్జీలు, నిత్యావసరాల ధరలు, ఔషధాల ధరలు పెరిగిపోతాయి. ఫలితంగా సామాన్య ప్రజలు ఇబ్బందిపడాల్సి వస్తుంది.

### యుద్ధం ముగిసేదెలా..?

యుద్ధం అనే రక్కసి కోరలు చాచినప్పుడు, ఆ సెగ కేవలం సరిహద్దులకే పరిమితం కాదు; అది సామాన్యుడి వంటింటి వరకు తాకుతుంది. ముడి చమురు ధరల పెరుగుదల ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న వేళ, "వినాశకాలే విపరీత బుద్ధి" అన్న చందంగా అగ్రరాజ్యాల పంతాలు మానవాళిని సంక్షోభంలోకి నెట్టేస్తున్నాయి. శాంతి అనేది ఒక ఆశయం కాదు, అది ఒక ఆచరణ. యుద్ధం వల్ల కలిగే గాయం మాసిపోవచ్చు కానీ, దానివల్ల కలిగే ఆర్థిక లోటు దశాబ్దాల పాటు వెంటాడుతుంది. హార్ముజ్ జలసంధి కేవలం ఒక నీటి మార్గం కాదు, అది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఒక నరము వంటిది. ఆ నరంలో రక్తం (చమురు) ప్రవహించడం ఆగితే, ప్రపంచం పక్షవాతానికి గురవుతుంది.కేవలం హార్ముజ్ మీదనే ఆధారపడకుండా, పైపులైన్ల ద్వారా లేదా ఇతర భూభాగాల ద్వారా చమురు రవాణా చేసే కొత్త మార్గాలను ప్రపంచ దేశాలు అభివృద్ధి చేసుకోవాలి. యుద్ధం వల్ల వచ్చేది వినాశనం, శాంతి వల్ల వచ్చేది వికాసం. ప్రస్తుత చమురు మంటలు చల్లారాలంటే రాజకీయ చదరంగం ఆగాలి. మానవాళి శ్రేయస్సు కోరి అడుగులు పడితేనే, ఈ 'బ్లాక్ గోల్డ్' సంక్షోభం నుండి మనం గట్టెక్కగలం.



## సదాశివపేట నుండి కొండగట్టుకు పాదయాత్ర

**మహా, సంగారెడ్డి ప్రతినిధి :** సదాశివపేట పట్టణంలోని శ్రీకృష్ణ నగర్ కాలనీ లో నెలకొన్న శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయం నుండి నాగుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో భక్తులు మంగళవారం కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా నాగుల విజయకుమార్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా భక్తులతో కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరడం జరుగుతుందని అన్నారు. కోరిన కోరికలు తీర్చే కొండగట్టు అంజన్న స్వామి ప్రజలందరినీ చల్లగా చూడాలని కోరుకున్నట్టు తెలిపారు. ఈ పాదయాత్రలో మంబిగారి ఆంజనేయులు, దూరజి నాగరాజ్, సిల్వరి అంబదాస్, మంబిగారి రమేష్, అల్లం శీను, చిన్న, నీరుడి శ్రీనివాస్, కృష్ణ పాల్గొన్నారు.



## సర్పంచులకు వార్డు మెంబర్లకు శిక్షణ తరగతులు

**మహా :సంగారెడ్డి ప్రతినిధి :** సదాశివపేట మండల కేంద్రంలో గత ఐదు రోజుల నుండి నూతనంగా ఎన్నికైన వార్డు మెంబర్లు మరియు ఉప సర్పంచ్ లకు శిక్షణ తరగతులు నిర్వహించారు.ఆదివారం ఆఖరి రోజు అవడంతో తంగడపల్లి గ్రామ వార్డు మెంబర్లు ఉప సర్పంచ్ గార్లు ఎం.పి.డి.ఓ గారికి, గ్రామ కార్యదర్శి గారికి మరియు శిక్షణ సిబ్బందికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తు వారిని సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ కె.లక్ష్మి గారు, శిక్షణ సిబ్బంది విక్రాంత్ రెడ్డి, విద్యాదర్ గౌడ్, సాయి కృష్ణ, వినోద్ కుమార్, పంచాయతీ కార్యదర్శి గీతాంజలి,గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ఎమ్మెల్యేల వర్క్ షాప్ కార్యక్రమములో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**మహా, సంగారెడ్డి ప్రతినిధి :** హైదరాబాద్ గండిపేటలోని గోల్కొండ రిసార్ట్స్ లో మంగళవారం నాడు బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యేల వర్క్‌షాప్ కార్యక్రమం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే కే. మాణిక్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ నాయకత్వం అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రజా సమస్యలను సమర్థంగా ప్రస్తావించే విధానం, ప్రభుత్వ విధానాలపై పార్టీ తరఫున తీసుకోవాల్సిన వైఖరి గురించి ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేసింది.రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రజల సమస్యలను బలంగా వినిపించడంతో పాటు పార్టీ విధానాలను సమర్థంగా ప్రతిపాదించాలని నాయకత్వం సూచించింది. కార్యక్రమంలో పలువురు బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.



## ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో గ్రామాల్లో పరిశుభ్రత పనులు

**పినపాక,మహా:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామపంచాయతీల్లో పరిశుభ్రత పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామాలను శుభ్రంగా ఉంచే దిశగా సర్పంచులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీలు, డ్రైనేజీలు శుభ్రపరచడం, చెత్తను తొలగించడం, మురుగునీటి కాలువలను శుభ్రం చేయించడం వంటి పనులను సర్పంచులు పర్యవేక్షిస్తూ నిర్వహిస్తున్నారు. అలాగే చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ పరిశుభ్ర గ్రామాల నిర్మాణానికి కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులతో కలిసి సర్పంచులు స్వయంగా పనులను పరిశీలిస్తూ అవసరమైన సూచనలు చేస్తున్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రజలకు సూచిస్తూ గ్రామస్థుల సహకారం కోరుతున్నారు. ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామాల్లో పరిశుభ్రత మెరుగుపడుతుందని, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యమని సర్పంచులు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం చేపడుతున్న ఈ కార్యక్రమానికి గ్రామస్థులు కూడా సహకరించాలని కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

## ఎమ్మెల్యే వేముల వీరేశం

- ఘనంగా 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' సన్నాహక సమావేశం..
- పట్టణ భద్రతకు రూ.30 లక్షల నిధుల కేటాయింపు..
- హాజరైన కలెక్టర్, ఎస్పీ మరియు ప్రజాప్రతినిధులు..





**నకిరేకల్, మహా :** రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకే చేరవేసేందుకు ప్రతి అధికారి, ప్రజాప్రతినిధి సమన్వయంతో కృషి చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని నారాయణ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవర్ మరియు ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఆయన దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణలో ఏర్పడిన ఇందిరమ్మ రాజ్యం పేదల సంక్షేమమే పరమావధిగా పనిచేస్తోందని పేర్కొన్నారు. గడిచిన రెండేళ్లలో సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలతో ప్రభుత్వం ప్రజల దరికి చేరింది. ఈ ప్రయోజనాలను మరింత సమర్థంగా అమలు చేసేందుకే ఈ 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టాం అని వివరించారు. గాంధీజీ ఆశించిన గ్రామ స్వరాజ్యం సాధించడమే ముఖ్యమంత్రి లక్ష్యమని ఆయన గుర్తు చేశారు.

**గంజాయి రహిత నియోజకవర్గమే లక్ష్యం..**


యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న గంజాయి మహమ్మారిపై ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు. గతంలో నియోజకవర్గంలో గంజాయి సమస్య తీవ్రంగా ఉండేదని ప్రస్తుతం దానిని చాలా వరకు కట్టడి చేశామని తెలిపారు. యువత తప్పుదారి పట్టకుండా సామాజిక బాధ్యతగా అందరూ కృషి చేయాలని కోరారు. పట్టణ భద్రతను పటిష్టం చేసేందుకు తన సొంత నిధుల నుంచి రూ.30 లక్షలతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు.

**మెరుగైన వైద్యం నిరంతర అభివృద్ధి..**

వైద్య రంగంలో నకిరేకల్ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ఎమ్మెల్యే తెలిపారు.నకిరేకల్ పట్టణంలో త్వరలోనే 100 పడకల ఆసుపత్రి ప్రారంభం చేసుకుంటామని మరియు రామన్నపేటలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి, చిట్యాల పట్టణంలో 30 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని రేషన్ కార్డులు లేని వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతి శాఖకు ప్రత్యేక రోజులను కేటాయించి ప్రజా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు, సర్పంచులు, కౌన్సిలర్లు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి

- 12న సర్పంచులు, కౌన్సిలర్లకు శిక్షణ కలెక్టర్ బి. చంద్రశేఖర్..
- ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం..



**నల్గొండ,మహా :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు ఈ నెల 12న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ శిక్షణ కార్యక్రమ ఉద్దేశాలను వివరించారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికతో పాటు ప్రభుత్వ ప్రాధాన్య పథకాలపై స్థానిక ప్రజాప్రతినిధులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించడమే ఈ శిక్షణ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వహించేలా పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు, కరదీపికలు, ఫ్లెక్సీల ద్వారా స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. శిక్షణకు హాజరయ్యే వారికి తాగునీరు, భోజనం, ఇతర కనీస వసతుల్లో ఎలాంటి లోటు రాకుండా చూడాలని స్పష్టం చేశారు.అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ.. ప్రజా పాలనలో భాగంగా మార్చి 6 నుంచి 15 వరకు చేపట్టిన పరిశుభ్రత కార్యక్రమాలు, ఫైళ్ల క్లియరెన్స్ ప్రక్రియను జిల్లాల్లో విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు కలెక్టర్లను అభినందించారు. 12న నిర్వహించే శిక్షణ ద్వారా స్థానిక సంస్థల ప్రతినిధులు ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే అవకాశం ఉంటుందని పది ముఖ్యమైన అంశాలపై వారికి లోతైన అవగాహన కల్పించాలని సూచించారు. 99 రోజుల పాటు సాగే ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రతి అంశాన్ని డాక్యుమెంటేషన్ చేయడంతో పాటు ఎప్పటికప్పుడు నివేదికలు పంపాలని ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి మంత్రితో పాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు ఇతర ప్రజాప్రతినిధులందరినీ ఆహ్వానించాలని సిఎస్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, సిపిఓ శ్రీనివాస్ మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర దొంగను పట్టించిన సిసి కెమెరాలు

- వైన్‌షాపుల చోరీ కేసును ఛేదించిన నల్గొండ వన్ టౌన్ పోలీసులు..
- రూ. 1.77 లక్షల నగదు, ఫోన్ స్వాధీనం నిందితుడు రిమాండ్..



**నల్గొండ టౌన్, మహా :** నల్గొండ పట్టణంలోని వైన్‌షాపుల్లో వరుస చోరీలకు పాల్పడుతూ పోలీసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న అంతరాష్ట్ర దొంగను వన్ టౌన్ పోలీసులు ఎట్టకేలకు అదుపులోకి తీసుకున్నారు. సీసీటీవీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేసినట్లు వన్ టౌన్ సీఐ ఏ. రాజశేఖర్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కేసు వివరాలను వెల్లడిస్తూ.. జిల్లాను నేరరహితంగా తీర్చిదిద్దేందుకు ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'నేను సైతం' కార్యక్రమం ఈ కేసు ఛేదనలో కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు.గత ఏడాది డిసెంబర్ 7వ తేదీన అర్ధరాత్రి సమయంలో మిర్యాలగూడ రహదారిలోని మహాలక్ష్మి వైన్ షాపులో గుర్తుతెలియని వ్యక్తి చొరబడి సుమారు రూ. 5 లక్షలకు పైగా నగదును ఎత్తుకెళ్లాడు. షాపు యజమాని ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. డీఎస్పీ కె. శివరాం రెడ్డి పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు వైన్ షాపులోని సీసీటీవీ దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలించాయి. ఈ క్రమంలో గతంలో ఆంధ్రప్రదేశ్‌లోని పలు చోట్ల దొంగతనాలకు పాల్పడిన వికారాబాద్ జిల్లాకు చెందిన పాత నేరస్థుడు కుమ్మరి నర్సింహారావు ఛాయలు కనిపించడంతో పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు.మంగళవారం ఉదయం దేవరకొండ రోడ్డులో అనుమానాస్పదంగా తిరుగుతున్న నర్సింహారావును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. వృత్తిరీత్యా వంట మాస్టర్ అయిన నర్సింహారావు సులభంగా డబ్బు సంపాదించేందుకు దొంగతనాలను అలవాటు చేసుకున్నాడు. గతంలో ఏపీలో పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చిన ఈ నిందితుడు, అక్కడ పోలీసులు గుర్తుపడతారనే భయంతో తెలంగాణకు మకాం మార్చాడు. నల్గొండ పట్టణంలోనే మూడు వైన్ షాపులను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడినట్లు నిందితుడు అంగీకరించాడు.ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన సీఐ రాజశేఖర్ రెడ్డితో పాటు ఎస్ఐలు సతీష్, లచ్చిరెడ్డి, వెంకటనారాయణ, సిబ్బంది అంజయ్య, రబ్బానీ, శ్రీనులను డీఎస్పీ శివరాం రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. నిందితుడి నుంచి రూ. 1,77,000 నగదు, ఒక సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. వ్యాపారస్తులు తప్పనిసరిగా తమ సంస్థల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అవి నేరాల నియంత్రణకు నిందితులను పట్టించడానికి ఎంతగానో దోహదపడతాయని పోలీసులు ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## పినపాక సమస్యలపై ఎమ్మెల్యే పాయం వినతిపత్రం అందజేత

**పినపాక సర్పంచ్ అలివేలు**

**పినపాక, మహా:** గ్రామ అభివృద్ధి, స్థానికంగా నెలకొన్న పలు సమస్యల పరిష్కారం కోరుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాధం ఆధ్వర్యంలో పినపాక సర్పంచ్ అలివేలు మంగ6 ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును ఎమ్మెల్యే స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో గత పదేళ్లుగా నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే పాయం సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి, సత్వరమే ఆయా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న బస్టాండ్ పునః ప్రారంభించాలనీ, గ్రామం లో విద్యుత్ స్థంబాల ఏర్పాటు, పలు కాలనీల్లో సీసీ రోడ్లు నిర్మాణం, నూతన గిరిజన బాలుర వసతి గృహం ఏర్పాటు, బీసి బాలుర వసతి గృహం చుట్టూ ప్రహరీ గోడ, వంటి సమస్యలు విన్నవించి, ఇందిరమ్మ ఇల్లు దరఖాస్తు దారుల అప్లికేషన్ లు అందజేశారు

## వరంగల్ మెడికోవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

ఉచిత పరీక్షలు ఆరోగ్యం పై సలహాలు సూచనలు

కలెక్టరేట్ ఐడిఓసిలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి విశేష స్పందన



**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని ఐడిఓసి కార్యాలయంలో మంగళవారం మెడికోవర్ హాస్పిటల్స్ వరంగల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి.ఆర్.డి.ఓ అధికారి విద్యా చందన హాజరై వైద్య శిబిరాన్ని సందర్శించి ప్రజలకు అందిస్తున్న సేవలను అభినందించారు.ఈ సందర్భంగా మెడికోవర్ హాస్పిటల్స్ వరంగల్ వైద్యులు మాట్లాడుతూ ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు చేరువగా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు మరింతగా నిర్వహిస్తామని తెలిపారు. వైద్య శిబిరానికి ఎంబిబిఎస్, డిఎన్‌బి జనరల్ మెడిసిన్ డాక్టర్ గిరీష్‌లోయ, ఎంబిబిఎస్, గైనకాలజిస్ట్ డాక్టర్ అమిత ఆలుగోజు పాల్గొని వైద్య సేవలందించినట్లుగా నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 200 మందికి పైగా ప్రజలకు ఉచిత వైద్య అందించినట్లుగా తెలిపారు. ఈ శిబిరంలో భాగంగా ప్రజలకు ఉచితంగా బీపీ, షుగర్, గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి మెడికోవర్ హాస్పిటల్స్ వరంగల్‌లో ఉపయోగించుకునే ఉచిత ఓపీ కూపన్ కార్డులు కూడా పంపిణీ చేశారు. ఈ శిబిరంలో మెడికోవర్ హాస్పిటల్స్, వరంగల్ వైద్య బృందం పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికోవర్ హాస్పిటల్స్ వైద్య బృందం, సిబ్బంది స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 13వ వార్డు అభివృద్ధి సహకరించండి

**జిఎం చింతల శ్రీనివాస్ కు వార్డు కౌన్సిలర్ ఉప్పు నాగమణి వినతి**



**సత్తుపల్లి, మహా:** పట్టణ పరిధిలోని 13వ వార్డు అభివృద్ధికి సహకరించాలని ఆ వార్డు కౌన్సిలర్ ఉప్పు నాగమణి హనుమంతరావు సింగరేణి సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. 13 వ వార్డులో సింహభాగం కొమ్మేపల్లి సింగరేణి ఆర్.అండ్.ఆర్ కాలనీ, సింగరేణి కార్మికుల వసతి గృహాలు ఉండడంతో స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ సూచనల మేరకు 13 వార్డ్ అభివృద్ధికి సహకరించాలని కొమ్మేపల్లి కాలనీలో కమ్యూనిటీ హాల్ ల నిర్మాణం, డ్రైనేజీల పునరుద్ధీకరణ, ఇతర పారిశుధ్య కార్యక్రమాలకు సహకరించాలని వార్డ్ కౌన్సిలర్ నాగమణి కోరారు. స్పందించిన జి.ఎం కాలనీ అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. అనంతరం జి.ఎం చింతల శ్రీనివాస్, ఎస్.ఓ.టు జి.ఎం శ్రీనివాస్ లను శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి నాయకులు తీగల క్రాంతికుమార్, పోగుల నాగేశ్వరరావు, స్థానిక నాయకులు షేక్ ఖలీల్, షేక్ బాజీ, పటాన్, యూసఫ్ ఖాన్, పెంద్ర బాపయ్య, గుంజ లక్ష్మణరావు, చల్లా వెంకటేశ్వరరావు, రహీం, గుర్రాల చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.


## బూర్గంపాడు తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల, కేజీబీవీ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్




**బూర్గంపహాడ్ మహా :** బూర్గంపాడు తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, భోజన నాణ్యత, పాఠశాల నిర్వహణ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. తనిఖీల సందర్భంగా పాఠశాల పరిసర ప్రాంతాలు, తరగతి గదులు, వంటశాలను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా లేదా అనే విషయాన్ని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. వంటశాలలో భోజనం తయారీ విధానం, ఆహార పదార్థాల నిల్వ విధానం, పరిశుభ్రత వంటి అంశాలను పరిశీలించారు. తరగతి గదులను సందర్శించిన జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉన్న ఐస్‌క్రీమ్ డిస్క్ బండిని గమనించిన కలెక్టర్ అక్కడికి వెళ్లి విక్రయిస్తున్న ఐస్‌క్రీమ్‌లపై ఉన్న గడువు తేదీలను, నాణ్యతను స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యతలేని లేదా గడువు ముగిసిన ఆహార పదార్థాలు విక్రయించరాదని స్పష్టం చేశారు. పాఠశాలలు, వసతి గృహాల్లో బయట నుంచి వచ్చే ఆహార పదార్థాలను అనుమతించకూడదని అధికారులకు ఆదేశించారు. విద్యార్థులను చూడటానికి వచ్చిన తల్లిదండ్రులకు కూడా భోజనం అందించాలని ఆదేశించారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం (కేజీబీవీ) పాఠశాలను కూడా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా తరగతి గదులు, మరుగుదొడ్లు, కిచెన్ షెడ్, వంట ఆహార పదార్థాలను పరిశీలించారు. మెనూ ప్రకారం కొన్ని ఆహార పదార్థాలు అందుబాటులో లేనివి గమనించిన కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నిర్ణీత మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం తప్పనిసరిగా అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తరగతి గదిలో విద్యార్థుల పాఠన సామర్థ్యాన్ని పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల ఇంగ్లీష్ పఠన సామర్థ్యాన్ని పెంపొందించే విధంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.


## పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ అంకిత్**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** ఈనెల 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రగతికి ఎంతో కీలకమైన పరీక్షలు కావడంతో నిర్వహణలో అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 73 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షలకు 12,731 మంది రెగ్యులర్ విద్యార్థులు, 404 మంది ప్రైవేట్ అభ్యర్థులు హాజరుకానున్నారని వెల్లడించారు. పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించబడతాయని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు విద్యుత్ మరుగుదొడ్లు కూర్చోవడానికి తగిన ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖతో సమన్వయం చేసుకొని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ప్రశ్నాపత్రాల రవాణా భద్రత విషయంలో అత్యంత జాగ్రత్తలు పాటించాలని సంబంధిత అధికారులకు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 బి సెక్షన్ అమలు, జిరాక్స్ కేంద్రాలపై నియంత్రణ వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా రవాణా సౌకర్యాల విషయంలో అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైద్యశాఖ అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన వైద్య సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ సుజాత, జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, డి పి ఓ సుధీర్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయంను కలిసిన విశ్రాంతి ఉద్యోగులు





- పలు సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి..
- సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ..

**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరులో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్ లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మంగళవారం విశ్రాంతి ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమకు సంబంధించిన పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి వినతిపత్రాన్ని అందజేశారు. వారి సమస్యలను విన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విశ్రాంతి ఉద్యోగులు సమాజానికి ఎంతో సేవ చేసినవారని, వారి సమస్యలు పరిష్కారమయ్యేలా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే పాయం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అల్లపల్లి మండలం తిర్లాపురం గ్రామానికి చెందిన పాయం లోకేష్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కును పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్ లో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో వైద్య చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వం ప్రజల పట్ల చూపుతున్న బాధ్యతకు నిదర్శనమని తెలిపారు. అవసరమైన సమయంలో ఈ నిధి ఎంతోమందికి ఆర్థిక భరోసాను కల్పిస్తోందన్నారు.భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి సహాయ నిధి సహాయం అందేలా కృషిచేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**గ్రామ సమస్యలపై ఎమ్మెల్యే పాయంను కలిసిన సర్పంచులు..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్ లో పినపాక మండలంలోని పినపాక, తోగ్గూడెం గ్రామ పంచాయతీలకు చెందిన ప్రతినిధులు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామాల్లో నెలకొన్న పలు అభివృద్ధి సమస్యలు, మౌలిక వసతుల అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పంచాయతీల్లోని సమస్యలు విన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వాటిని పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పినపాక మండల అధ్యక్షులు గోడిశాల రామనాధం, పినపాక సర్పంచ్ అరిగేల అలివేలు, ఉపసర్పంచ్ బోడ తిరుపతయ్య, తోగ్గూడెం సర్పంచ్ పూనెం వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ అచ్చా నవీన్ పాల్గొన్నారు. అలాగే మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, ఆరె నవీన్, స్వతంత్ర రెడ్డి, చిట్టీమల్ల సతీష్, దొంకనా సాంబశివరావు, కొంపెల్లి మల్లేష్, పొన్నం వీరయ్య, కోడిరెక్కల సాయి కుమార్ తదితరులు హాజరయ్యారు.

# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ




**కారేపల్లి, మహా :** చంద్రు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని మంగళ వారం అందజేశారు. ఫౌండేషన్ స్థాపకులు సూర్యతండా ఉపాధ్యాయులైన భూక్యా వీరన్న కోమట్లగూడెం, కస్తూర్బావిద్యాలయం, గేటుకారేపల్లి, పేరుపల్లి, మూలపోచారం పదోతరగతి విద్యార్థులు 250 పరీక్షా సామాగ్రిని అందజేశారు. ఈసందర్భంగా భూక్యా వీరన్న మాట్లాడుతూ ఆర్థికంగా వెనకబాటు ఉన్న విద్యార్థులుకు ఫౌండేషన్ ద్వారా తోడ్పాటు అందిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పేరుపల్లి సర్పంచ్ బానోత్ పద్మవీరభద్రం, పాఠశాల హెచ్ఎంలు శారదా, ఝాన్సీసౌజన్య, జయరాజు, లక్ష్మి ఆనంద్, చంద్రు ఫౌండేషన్ సభ్యులు రవి, రమేష్ , భాను శ్రీ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షల్లో అక్రమాలకు
# సిద్ధమవుతున్న పంతుళ్లు

- మాస్ కాపీయింగ్ కు కసరత్తు
- మ్యానేజ్ చేసేందుకు విద్యార్థుల నుంచి వసూళ్లు
- ఆశ్రమ స్కూల్ హెడ్మాస్టర్ లే సూత్రధారులు

**కారేపల్లి ,మహా:** విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత విలువలు కలిగిన బావి భారత పౌరులు గా విద్యార్థులను తీర్చి దిద్దాల్సిన ఉపాధ్యాయులే ఉత్తమ ఫలితాల కోసం అక్రమాలకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. సభ్య సమాజం చీదరించుకుంటుందేమోనని ఏమాత్రం లేకుండా కొందరు ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులను మాస్ కాపీయింగ్ చేయించి వారిని ఎలా పాస్ చేయించాలనే అక్రమానికి అన్వేషణ మొదలు పెట్టడం అందర్నీ ఆశ్చర్యానికి గురి చేయొచ్చు... కానీ ఇది ఖమ్మం జిల్లా కారేపల్లి మండలంలో కొందరు పంతుళ్లు పదో తరగతి పరీక్షల కోసం అక్రమంగా పాస్ చేయించడం కోసం అడ్డదారులు వెతకడం అక్షర సత్యం... ప్రధానంగా ఆశ్రమ స్కూల్ల ఉపాధ్యాయులకు గిరిజన సంక్షేమ శాఖ ఫలితాలు సక్రమంగా రాకపోతే టీచర్లపై చర్యలు తీసుకునే విధానం ఉంటుంది కాబట్టి ఈ అక్రమానికి అలవాటు పడ్డారని ఆరోపణలు ఉన్నాయి... కారేపల్లి మండలంలో ఈ తతంగం గత కొన్నేళ్లుగా సాగుతుందనే విషయం బహిరంగ రహస్యమే...

**ఆశ్రమ స్కూల్ హెడ్మాస్టర్ లే సూత్రధారులు...**

పదోతరగతి పరీక్షల్లో మాస్ కాపీయింగ్ తో నూరు శాతం ఫలితాలు సాధించడం కోసం పాల్పడే అక్రమాలకు ఆశ్రమ స్కూల్ హెడ్మాస్టర్ లు, వార్డెన్ లే కీలక పాత్ర పోషిస్తున్నారని ఆరోపణలున్నాయి. ఆశ్రమ స్కూల్ విద్యార్థులు పరీక్షలు రాసే వారికి అనుకూల ముండే టీచర్లను సిబ్బందిని నియమించుకునే ప్రక్రియకు ఇప్పటికే శ్రీకారం చుట్టారు. మేనేజ్ చేసుకునే విధానం కోసం ఆశ్రమ స్కూళ్లలో విద్యార్థుల నుంచి డబ్బులు కూడా వసూలు చేస్తున్నట్లు సమాచారం.

**నూరు శాతం ఫలితాల కోసం...**

గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారుల చర్యల నుంచి తప్పించుకోవడం కోసం ఆశ్రమ స్కూల్స్ నిర్వాహకులు పడరాని పాట్లు పడుతున్నారు. స్థానికంగా ఆశ్రమ స్కూళ్లలో అందుబాటులో ఉండి విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులు పట్టణాల నుంచి రాకపోకలు సాగిస్తూ , ఇతరత్రా వ్యక్తిగత కార్యకలాపాలకు ప్రాధాన్యతనిస్తూ కాలం గడుపుతున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి. చదవడం రాయడం కూడా రాని విద్యార్థులు కూడా పాస్ అవుతున్నారంటే ఇక్కడ ఏ స్థాయిలో మాస్ కాపీయింగ్ జరుగుతుందో గత ఫలితాలే నిదర్శనం. ఇక్కడి అక్రమంపై జిల్లా స్థాయి ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# లింగ వివక్షకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలి

## సిఐటియు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ ర్యాలీ









**కుషాయిగూడ, మహా :** లింగ వివక్ష, మహిళలపై జరుగుతున్న దాడులను సమాజం మొత్తం కలిసి ప్రతిఘటించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్.వి.రమ పిలుపునిచ్చారు. సిఐటియు మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కమలానగర్‌లోని సిఐటియు కార్యాలయం భాస్కర్ భవన్ నుంచి ర్యాలీ నిర్వహించి అనంతరం ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం.వినోద, జిల్లా శ్రామిక మహిళ. కన్వీనర్ ఎం . రేవతి కళ్యాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్.వి.రమ మాట్లాడుతూ.. అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం మహిళల సుదీర్ఘ పోరాటాల ఫలితమని తెలిపారు. నేడు పాలకులు, కార్పొరేట్ సంస్థలు మార్చి 8ను వ్యాపార ప్రకటనలు, వస్తువుల అమ్మకాలకే పరిమితం చేస్తూ మహిళా ఉద్యమాల స్ఫూర్తిని నీరుగారుస్తున్నారని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ ప్రయోజనాలకు అనుకూలంగా విధానాలు అమలు చేస్తోందని, మహిళలకు సమాన హక్కులు, సమాన పనికి సమాన వేతనం కల్పించడంలో విఫలమైందన్నారు. దేశవ్యాప్తంగా మహిళలు, పిల్లలపై హింసలు పెరుగుతున్నప్పటికీ నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రామిక మహిళలు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయడం అన్యాయమని అన్నారు. ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.అరుణజ్యోతి మాట్లాడుతూ... గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించడం వల్ల గ్రామీణ మహిళల జీవనోపాధిపై ప్రభావం పడుతోందన్నారు. మహిళలపై అత్యాచారాలు, యాసిడ్ దాడులు, హత్యలు పెరుగుతున్నప్పటికీ వాటిని అరికట్టడంలో పాలకులు విఫలమవుతున్నారని విమర్శించారు. మహిళా సాధికారత పేరుతో గొప్పలు చెప్పే ప్రభుత్వం వాస్తవంలో పురుషాధిపత్యానికే ప్రోత్సాహం ఇస్తోందన్నారు. శ్రామిక మహిళ మేడ్చల్ జిల్లా కన్వీనర్ ఎం.రేవతి కళ్యాణి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు మహిళలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని అన్నారు. మహిళలకు సమాన హక్కులు, సమాన పనికి సమాన వేతనం కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్ర అశోక్ మాట్లాడుతూ..పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం (2013) అమలులో లోపాలున్నాయని అన్నారు. అన్ని కార్యాలయాల్లో అంతర్గత ఫిర్యాదు కమిటీలు ఏర్పాటు చేసి చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కె.ఉన్నికృష్ణన్, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, స్టేషనరీ సామగ్రి మరియు కథల పుస్తకాలు పంపిణీ




**సూర్యాపేట జిల్లా మహా:** లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి అధ్యక్షతన జడ్పీహెచ్ఎస్ జాన్‌పహాడ్ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, స్టేషనరీ సామగ్రి మరియు కథల పుస్తకాలు పీఎంజేవై ఏదుల అంజి రెడ్డి ఆర్థిక సహాయంతో మంగళవారం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా గుండ్రెడ్డి సైదిరెడ్డి,ఏదుల అంజి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి అవసరమైన సౌకర్యాలను కల్పించడం లయన్స్ క్లబ్ లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండా లింగయ్య, ఉపాధ్యాయులు,పూర్వ అధ్యక్షులు రామస్వామి జిలకర, క్లబ్ సభ్యులు గంధం శావయ్య,బాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమానికై
# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక

- అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించాలి
- సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**రంగా రెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** అన్ని వర్గాల సంక్షేమానికై రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణను అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు పై జిల్లా కలెక్టర్ సి,నారాయణా రెడ్డి, జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలలో పారిశుద్ధ నిర్వహణ విధిగా చేపట్టాలని, అదే విధంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. సమస్యలు లేని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఉగాది సందర్భంగా సామూహిక గృహప్రవేశాలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా చివరి దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను వేగవంతం చేసి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని సూచించారు. గ్రౌండింగ్ కానీ పనులు గ్రౌండింగ్ చేసి పూర్తి అయ్యేలా చూడాలని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, జనన మరణ ధృవీకరణ పత్రాలు వంటివి ఏ ఒక్క ఫైల్ కూడా పెండింగ్ లేకుండా నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట మరమ్మత్తులు, పెయింటింగ్ పనులు చేపట్టాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఏ ఒక్క అధికారి కూడా నిర్లక్ష్య ధోరణి అవలంభించకుండా పని చేయాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశించారు. థీమ్ నోడల్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పనులు వేగవంతం అయ్యే విధంగా చూడాలన్నారు. వేసవి మొదలైన సందర్భంగా జిల్లాలో ఎక్కడ కూడా నీటికి ఇబ్బందులు ఏర్పడకుండా చూడాలని తెలిపారు. ఈ నెల 14వ తేదీ నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలకు అన్నీ ఏర్పాట్లు చేయాలని పరీక్ష కేంద్రంలో అన్నీ మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్, డీఆర్ఓ సంగీత, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, జిల్లా అధికారులు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులపై సస్పెన్షన్ వేటు!

- ఎంపీఓ ఎం.జయంత్ రెడ్డికి ఛార్జ్ మెమో జారీ.?
- మరో ముగ్గురు కార్యదర్శిలకు షోకాజ్ నోటీస్
- ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి
- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సస్పెన్షన్ తప్పదు
- జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి




**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో నిర్లక్ష్యం వహించిన, ఇద్దరు పంచాయతీ కార్యదర్శులపై జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మంగళవారం సస్పెన్షన్ వేటు వేశారు. రంగారెడ్డి జిల్లా, ఫరూక్ నగర్ మండలంలోని బూర్గుల పంచాయతీ కార్యదర్శి ఎం.సరోజ, పై అధికారుల అనుమతి లేకుండా సెలవుల్లో వెళ్లడంతో పాటు రికార్డుల నిర్వహణ సరిగా లేని కారణంగా, ఆమెను విధుల నుంచి తొలగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ప్రజా పాలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 9న డిపివో సురేష్ మోహన్, ఫరూక్ నగర్ మండలంలోని కాశి రెడ్డి గూడ, బూర్గుల గ్రామ పంచాయతీలను సందర్శించి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా రోజువారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలను చేపట్టకుండా నిర్లక్ష్యం వహిస్తూ ఆనుకున్న లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైన పంచాయతీ కార్యదర్శి కె.వాసవాచారిపై సస్పెన్షన్ వేటు వేశారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు మార్గ నిర్దేశం చేయడంలో విఫలమైన మండల పంచాయతీ అధికారి ఎం.జయంత్ రెడ్డికి ఛార్జ్ మెమో జారీ చేశారు. కందుకూరు మండలంలోని కందుకూరు, ముచ్చర్ల, కొత్తగూడ గ్రామ పంచాయతీలలోని పారిశుద్ధ్య నిర్వహణలో తడి చెత్తపొడి చెత్త నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన గ్రామ పంచాయతీ కార్యదర్శులు కె.ఇంద్ర సేనా రెడ్డి, కె.శ్రీహరి, టి.నరేందర్ గౌడ్ లకు షోకాజ్ నోటీసులను జారీ చేసినట్లు డిపివో సురేష్ మోహన్ తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్య వహిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించలేదని తేల్చి చెప్పారు.

## జవహర్ నగర్‌లో అక్రమ నిర్మాణాలపై
# రెవెన్యూ అధికారుల చర్యలు

- ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు నిర్వహిస్తే క్రిమినల్ కేసులు
- తాసిల్దార్ బైరెడ్డి రాజేష్



**కుషాయిగూడ, మహా :** జవహర్ నగర్ పరిధిలోని పాత గబ్బిలాలపేట, ఇందిరా రాజీవ్ నగర్ తదితర కాలనీలలో ప్రభుత్వ భూములపై నిర్మించిన అక్రమ నిర్మాణాలపై కాప్రా రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్ స్పెక్టర్ గిరిధర్ సత్యనారాయణ సిబ్బంది తనిఖీలు నిర్వహించి, గబ్బిలాలపేటలో బేస్‌మెంట్ నిర్మాణం, ఇందిరా రాజీవ్ నగర్‌లో ఒక గది నిర్మాణం, కార్మికా నగర్ ప్రాంతంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేసిన అక్రమ నిర్మాణాలను గుర్తించారు. ఈ నిర్మాణాలను అధికారులు కూల్చివేసి ప్రభుత్వ స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ భూములపై అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ హెచ్చరించారు. రాబోయే రోజుల్లో కూడా ప్రభుత్వ భూములపై ఆక్రమణలు సహించబోమని, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు కొనసాగిస్తామని రెవెన్యూ అధికారులు తెలిపారు. ప్రభుత్వ భూములను పరిరక్షణ గా ముందుకు కలుద్దామని బైరెడ్డి రాజేష్ మహా కు తెలిపారు ఎవరైనా ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు నిర్వహించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని బైరెడ్డి రాజేష్ హెచ్చరించారు

## నూతన సాంకేతిక విధానాలపై శాస్త్రవేత్తలు
# రైతులను ప్రోత్సహించాలి




**సూర్యాపేట జిల్లా మహా**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కే.వి.కే గడ్డిపల్లిలో ఏర్పాటు చేసిన శాస్త్రీయ సలహా సంఘం సమావేశంలో, దక్షిణ తెలంగాణ మండలం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పాలెం, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసర్చ్ డాక్టర్ ఎల్.కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని రైతులని,శాస్త్రవేత్తలను ఉద్దేశించి మాట్లాడుతూ శాస్త్రవేత్తలు రైతుల ఆదాయం రెట్టింపు కోసం కృషి చేయాలి అని అన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నూతన సాంకేతికతను ఎప్పటికప్పుడు శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించాలన్నారు.వరికి ప్రత్యామ్నాయం గా ఆరుతడి పంటలపై ప్రోత్సాహం, సమగ్ర వ్యవసాయ విధానాలు ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యసాయం పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో కే.వి.కే సీనియర్ సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇంచార్జి డి.నరేశ్ 202526వ సంవత్సరం లో చేపట్టిన వివిధ కార్యక్రమాలను వివరించారు.తదుపరి శాస్త్రవేత్తలు డి.నరేష్, సిహెచ్.నరేష్, ఏ. కిరణ్, డి. ఆదర్శ్, డా.పి. అక్షిత్ సాయి, యన్.సుగంధి వారు చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలోనాబార్డు డీడీఎం డి. రవీందర్ నాయక్, డా.ఎన్.ప్రవీణ్ ప్రొఫెసర్ ఈ ఈ ఐ, జిల్లా వ్యవసాయ అధికారి జి శ్రీధర్ రెడ్డి.కంపసాగర్ కే.వి. కె హెడ్ డా.పి.చంద్రశేఖర్, డి. ప్రీతం కుమార్ మండల వ్యవసాయ అధికారి, ఎం. మహేష్ సూర్యాపేట జిల్లా ఉద్యానఅధికారి, ఎం. డి గ్లాస్మియ వివేకానంద ఎన్జీవో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శాస్త్రీయ సలహా సంఘ సభ్యులు మరియు రైతులు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు ఊరట..

**ఆరంఘర్ బస్ స్టాప్‌లో 'మదర్ ఫీడింగ్ క్యాబిన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, మహా ;** చిన్నారులతో ప్రయాణించే తల్లుల సౌకర్యార్థం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని ఆరంఘర్ బస్ స్టాప్ వద్ద మంగళవారం నూతనంగా ఏర్పాటు చేసిన మదర్ ఫీడింగ్ క్యాబిన్ (తల్లిపాల కేంద్రం) ను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి రద్దీ ప్రదేశాలలో పసిబిడ్డలకు పాలు ఇవ్వడానికి తల్లులు ఎంతో ఇబ్బంది పెడుతుంటారు, అతల్లుల ఇబ్బందులను తొలగించి, ప్రైవసీ కల్పించడమే ఈ క్యాబిన్ల యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు.మహిళా శిశు సంక్షేమ శాఖ ( ఐసిడిఎస్ ) ఈ రకమైన వసతులను కల్పించడం అభినందనీయమన్నారు. ఆరంఘర్ వంటి ప్రధాన జంక్షన్‌లో ఎంతో మందికి తల్లులకు ఉపయోగపడుతుంది. తల్లిపాలు శిశువుకు ఎంతో అవసరము, పాలు ఇచ్చే విషయంలో తల్లులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు.ఈ క్యాబిన్‌లో తల్లులు తమ బిడ్డలకు పాలు ఇచ్చేందుకు సౌకర్యవంతమైన సీటింగ్, ఫ్యాన్ , లైటింగ్ వసతులు కల్పించబడ్డాయి. ప్రయాణంలో ఉన్న మహిళలు ఎటువంటి సంకోచం లేకుండా ఈ సేవలను వినియోగించుకోవచ్చు న్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారులు, అంగన్వాడీ సూపర్వైజర్లు,పార్టీ నాయకులు జిహెచ్ఎంసి అధికారులు తదర పాల్గొన్నారు.

## చంద్రయాణ్ గుట్ట నుంచి మైలార్దేవ్‌పల్లి వెళ్లే వాహనాల దారి మళ్లింపు...



**రాజేంద్రనగర్ మహా ;** మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడ వద్ద సి సి రోడ్డు పనులు జరుగుతున్నందున వాహనాల రాకపోకలు నెమ్మదిగా జరుగుతాయి. చంద్రయాణ గుట్ట నుండి మైలార్ దేవ్ పల్లి వైపు వచ్చే వాహనాలు పహాడీ షరీఫ్ లేదా ఫలక్ నుమా మీదగా ప్రత్యామ్నాయ మార్గాల్లో అరంఘర్ చేరుకోవాలని రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు వాహనా దారులకు మార్గ నిర్దేశం చేశారు.

# జర్నలిస్టులపై దాడి అమానుషం

- టీడబ్ల్యూజేఎఫ్ చేవెళ్ల డివిజన్ కమిటీ సంఘీభావం
- టీడబ్ల్యూజేఎఫ్ చేవెళ్ల అధ్యక్షుడు రాజు ఆగ్రహం

**మొయినాబాద్ మహా:** షాబాద్ మండలంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు శివగళ్ల శేఖర్, నాగర్‌గూడ నరేందర్‌లపై జరిగిన దాడిని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు చేగూరి రాజు తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న జర్నలిస్టులపై ఇలాంటి దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టులపై భౌతిక దాడికి పాల్పడిన నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, వారిని రిమాండ్‌కు తరలించాలని డిమాండ్ చేశారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే జర్నలిస్టులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. జర్నలిస్టులు తలుచుకుని పెన్ డౌన్ చేస్తే ప్రభుత్వ యంత్రాంగం స్తంభించిపోతుందని, పాలకులకు ప్రజలకు మధ్య వారధిగా ఉండే వ్యవస్థకు విఘాతం కలిగించడం ఎవరికీ మంచిది కాదని హెచ్చరించారు. దాడికి గురైన జర్నలిస్టులకు సంఘం అండగా ఉంటుందని, నిందితులకు శిక్ష పడే వరకు పోరాడుతామని రాజు స్పష్టం చేశారు. టీడబ్ల్యూజేఎఫ్ చేవెళ్ల డివిజన్ కమిటీ తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

# యువత దేశరక్షణకు ఆర్మీలో చేరాలి




**మొయినాబాద్ మహా:** దేశ రక్షణ కోసం యువత ఆర్మీలో చేరాలని ఆర్మీలోని వన్ తెలంగాణ బెటాలియన్ లెఫ్టినెంట్ కల్నల్ పునీత్ శర్మ తెలిపారు. మండలంలోని ఎన్కేపల్లి పరిధిలోని జేబీఐఈటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏన్సీసీ శాఖను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పునిత్ శర్మ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు దేశభక్తి కలిగి ఉండాలని, దేశ రక్షణ కోసం ఆర్మీలో చేరాలని సూచించారు. నేషనల్ డిఫెన్స్ ఆకాడమీలో చేరాలని తెలిపారు. ఎన్ సీసీ యొక్క అవశ్యకతను వివరించారు. భారతదేశానికి సేవా చేసే లక్ష్యాలను అలవార్చుకోవాలని సూచించారు. దేశ సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జేబీ విద్యసంస్థల కార్యదర్శి జేవీ కృష్ణారావు, ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణమాచారి, డైరెక్టర్ సంజయ్, క్యాంపస్ ఆడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కల్నల్ దూబె, జేబీఐఈటీ డీఓజీ చైర్మన్ కౌలురి ఇనాక్, సీటీఓ సంతోష్‌కుమార్, డాక్టర్ కార్తికేయన్, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరమైన ట్రాన్స్ ఫార్మర్ తరలింపు

- విద్యుత్ స్తంభాలతో సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి
- ఆదిభట్ల విద్యుత్ ఏఈ జయన్న



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** పోచారం గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్ తరలించిన, విద్యుత్ అధికారి జయన్న. ఆదిభట్ల విద్యుత్ సెక్షన్ పరిధిలోని పోచారం గ్రామంలో రోడ్డుకు ఆనుకొని అటుగా వచ్చి పోయే వాహనదారులకు, పశువులకు గాని ఎంతో ప్రాణాపాయంగా ఉన్న ట్రాన్స్ఫారంతో, ఎవరికి కూడా ప్రమాదం జరగవద్దనే సదుద్దేశంతో అక్కడి నుంచి మరో చోటుకు తరలించడం జరిగిందని ఏఈ జయన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ... ఆదిభట్ల సెక్షన్ పరిధిలో ప్రమాదకర పరిస్థితిలో ఉన్న ట్రాక్స్ ఫార్మర్, విద్యుత్ స్తంభాలు, తీగలను తొలగించడం జరుగుతుందని తెలిపారు. మీ మీ ప్రాంతాలలో విద్యుత్ స్తంభాలు, తీగల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఏఈ జయన్నా, ప్రజలకు సూచించారు.

# అదుపుతప్పి దూసుకొచ్చిన కారు

**మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి తీవ్ర గాయాలు**



**కుషాయిగూడ, మహా :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్లో మంగళవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అంబేద్కర్ నగర్లోని మిలీనియం పాఠశాల సమీపంలో మంగళవారం ఉదయం ఓ కారు అతివేగంగా దూసుకు వచ్చి చెట్టును ఢీకొట్టగా అనంతరం అక్కడే విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులపై కారు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ప్రదీప్, రవి అను ఇద్దరు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే అంబులెన్స్ కు, ఫోన్ చేయగా, వెంటనే వారిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# ఇచ్చిన చెక్ కూడా బౌన్స్..

ఇండస్ట్రీలో సమస్యలు చాలానే ఉన్నాయి. మరీ ముఖ్యంగా హీరోయిన్లని.. దర్శకనిర్మాతల దగ్గర నుంచి నిర్మాణ సంస్థలు పలు రకాలుగా ఇబ్బందులు పెడుతూనే ఉంటాయి. కాకపోతే అప్పుడప్పుడు మాత్రమే ఇలాంటివి బయటపడుతుంటాయి. తాజాగా ఓ టాలీవుడ్ హీరోయిన్ కూడా ఇలానే నిర్మాణ సంస్థ తన రెమ్యునరేషన్ ఇవ్వకుండా చాలా ఇబ్బంది పెడుతోందని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. రన్ రాజా రన్, టైగర్, ఒక్క క్షణం, రాజుగారి గది 2 తదితర తెలుగు సినిమాల్లో హీరోయిన్‌గా చేసిన సీరత్ కపూర్.. చివరగా 2024లో మనమే, ఉషా పరిణయం చిత్రాల్లో కనిపించింది. మరి ప్రస్తుతం ఏ మూవీ చేస్తుందో ఏమో గానీ షూటింగ్ పూర్తయి నాలుగు నెలలు అవుతున్న తనకు రావాల్సిన పారితోషికం ఇవ్వట్లేదని చెప్పి ఓ ట్వీట్ చేసింది. 'షూటింగ్ పూర్తయ్యి నాలుగు నెలలు గడిచినా సరే సంబంధిత ప్రొడక్షన్ టీమ్ నా రెమ్యునరేషన్ ఇవ్వలేదు. నా కుటుంబంలో అత్యవసర వైద్య పరిస్థితి ఉందని చెప్పినా స్పందించలేదు. చాలా సహనంతో ఎదురుచూస్తున్నా. నా టీమ్‌కి ఇవ్వాల్సిన పారితోషికం ఇంకా పెండింగ్‌లోనే ఉంది. టీమ్‌కు ఇచ్చిన చెక్కు కూడా బౌన్స్ అయింది. దీన్ని ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించండి. లేకపోతే తదుపరి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది' అని సీరత్ కపూర్ రాసుకొచ్చింది. ఇలాంటి విషయాల్లో కాస్త బాధ్యతతో వ్యవహరించాలని హితవు చెప్పింది. మరి ఈమెని ఇబ్బంది పెడుతున్న ఆ నిర్మాణ సంస్థ పేరు బయటపెట్టలేదు.



### యువ మోడల్‌తో మలైకా

# అరోరా డేటింగ్..

బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్స్‌లో ఒకరిగా సూపర్ ఫ్యాన్ బేస్ ఉన్న సీనియర్ నటీమణుల్లో టాప్‌లో ఉంటుంది మలైకా అరోరా. ఐదు పదుల వయస్సు దాటినా అందం, అభినయంలో కుర్రహీరోయిన్లకు గట్టి పోటీనిస్తుంటుంది. ఈ బ్యూటీ గతంలో అర్జున్ కపూర్‌తో చెట్టాపట్టాలేసుకుని తిరుగుతూ నెట్టింట హాట్ టాపిక్‌గా మారిందని తెలిసిందే. అర్జున్ కపూర్‌తో లాంగ్ రిలేషన్‌షిప్ తర్వాత ఇప్పుడిక మరో యువ మోడల్ కమ్ యాక్టర్ సోరబ్ బేడితో కనిపిస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. ఈ ఇద్దరూ ఇటీవలే ఓ పార్టీలో కలిసి కనిపించడంతో వీరి మధ్య ఏదో నడుస్తోందంటూ ఊహాగానాలు ఊపందుకున్నాయి. 52 ఏండ్ల వయస్సున్న మలైకా అరోరా 32 ఏండ్ల సోరబ్ బేడీతో రిలేషన్‌షిప్‌లో ఉందంటూ సోషల్ మీడియాలో పుకార్లు షికారు చేస్తున్నాయి. అయితే ఇప్పటివరకైతే ఈ వార్తలపై మలైకా అరోరా నుంచి మాత్రం ఎలాంటి అప్‌డేట్ బయటకు రాలేదు. ప్రస్తుతానికి ఈ వార్త గాసిప్‌లానే నెట్టింట రౌండప్ చేస్తుండగా.. రాబోయే రోజుల్లో ఏమైనా అఫీషియల్ అనౌన్స్ మెంట్ కానీ ఉంటుందా..? అనేది చూడాలి. మొత్తానికి మలైకా అరోరా తనకంటే 20 ఏండ్లు చిన్నవాడైనా సోరబ్ బేడీతో కనిపించి కొత్త ట్రెండ్‌కు శ్రీకారం చుడుతుందా..? ఏంటీ అని తెగ గుసగుసలాడుకుంటున్నారు సినీ జనాలు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020,
PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com